News Daily

ఎడిటర్ :

B. ఉపేందర్

cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK
చంద్ర కాంత్

NEWS

తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :276 | ఖమ్మం | శనివారం, నవంబర్ 7, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

హౌసింగ్ బోర్డుకు సుప్రీం డెడ్‌లైన్

- ఈ నెల 23లోగా ఇళ్ల రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలి
- ఆస్తుల విక్రయాలు, బదిలీలపై నిషేధం
- తుది తీర్పు వచ్చేవరకు మూడో పక్షానికి హక్కులు కల్పించొద్దు
- ఏళ్ల నిరీక్షణకు తెరపడేనా?



హైదరాబాద్

తెలంగాణ హౌసింగ్ బోర్డు ఇళ్ల రిజిస్ట్రేషన్ల వివాదంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారుల ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఈ నెల 23వ తేదీలోగా పూర్తి చేయాలని హౌసింగ్ బోర్డును ఆదేశించింది. అదే సమయంలో వివాదాస్పద ఆస్తులను ఇతరులకు విక్రయించడం, బదిలీ చేయడంపై ఆంక్షలు విధించింది. కేసులో తుది తీర్పు వెలువడే వరకు మూడో పక్షానికి ఎలాంటి హక్కులు కల్పించరాదని స్పష్టం చేసింది. హౌసింగ్ బోర్డు పరిధిలో పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారుల ఇళ్ల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన - మిగతా 3లో



ప్రపంచ ఏఐ అప్లికేషన్ క్యాపిటల్‌గా భారత్

- సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ తయారీలో మరో ముందడుగు
- సెమికాన్ 2.0 పోర్టల్ ప్రారంభించిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్
- రూ.7,500 కోట్లకు పైగా విలువైన 12 ఎలక్ట్రానిక్స్ ప్రాజెక్టులకు ఆమోదం
- దేశీయ జీపీయూ చిప్ అభివృద్ధికి రోడ్‌మ్యాప్ సిద్ధం

కొడంగల్‌లో అభివృద్ధి జాతర!

- మూడు రోజుల పాటు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన..
- రూ.9,100 కోట్ల పనులకు శ్రీకారం
- మెగా రైతు మేళా, పారిశ్రామిక ప్రదర్శన ప్రారంభం..
- 13 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- 10 జిల్లాల నుంచి 50 వేల మంది రైతులతో భారీ బహిరంగ సభ..
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో దీపావళి వేడుకలు



వికారాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ నెల 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న ఈ పర్యటనలో నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేయనున్నారు. సుమారు రూ.9,100 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు ఇప్పటికే పూర్తయిన పలు నిర్మాణాలను ప్రారంభించనున్నారు. మెగా రైతు మేళా, పారిశ్రామిక ప్రదర్శనను ప్రారంభించి రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించనున్నారు. మూడు రోజుల పర్యటనలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రైతు సంక్షేమం, మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. శనివారం ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని ఎంసీహెచ్ఆర్డీ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరనున్న సీఎం రేవంత్‌రెడ్డి వికారాబాద్ జిల్లా హకీంపేటకు చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన మెగా రైతు మేళా, పారిశ్రామిక ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తారు. - మిగతా 3లో

దిల్లీని కమ్మేసిన కాలుష్యం.. గ్రాప్-3 ఆంక్షలు అమలు

- ఏక్యూఐ 390 దాటడంతో అత్యవసరం కాని నిర్మాణ పనులపై నిషేధం
- బీఎస్-3 పెట్రోల్, బీఎస్-4 డీజిల్ వాహనాలపై ఆంక్షలు
- చిన్నారులకు ఆన్‌లైన్ తరగతులు.. మెట్రో, బస్సు సర్వీసులు పెంపు
- ధంతేరస్ కొనుగోళ్లతో కిక్కిరిసిన రహదారులు






ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైన వారికి మరో అవకాశం

- ఏపీ, తెలంగాణ సహా ఏడు రాష్ట్రాల ఓటర్లకు ఈసీ వెసులుబాటు
- ఎన్యూమరేషన్ ఫారాలు అందని వారికి మళ్లీ దరఖాస్తు చేసుకునే ఛాన్స్
- ఇంటింటికీ వెళ్లి ఓటర్లను సంప్రదించాలని అధికారులకు ఆదేశాలు
- ఈసీ నిర్ణయంపై కాంగ్రెస్ విమర్శలు.. యూటర్న్ అంటూ జైరాం రమేశ్ వ్యాఖ్యలు

అన్నదాత సహా అందరికీ ముప్పే!



- ఎల్‌నినో దెబ్బ.. అన్నదాత నుంచి సామాన్యుడి వరకు ముప్పే
- వ్యవసాయాన్ని కుదిపేస్తున్న వాతావరణ మార్పులు: క్లైమేట్ ట్రెండ్స్ శ్వేతపత్రం
- ఆహార ధరలు, గృహ బడ్జెట్లు, ద్రవ్యోల్బణంపైనా ప్రభావం
- దేశంలో ఆరు రాష్ట్రాల్లో కరవు ప్రకటన
- ప్రకృతి వ్యవసాయం, కోల్డ్ చైన్ విస్తరణకు నివేదిక సిఫార్సు

న్యూఢిల్లీ

ఎల్‌నినో ప్రభావంతో దేశంలో వాతావరణ పరిస్థితులు మారుతున్నాయని, వ్యవసాయ ఉత్పాదకతపై తీవ్ర ప్రభావం పడుతోందని క్లైమేట్ ట్రెండ్స్ సంస్థ హెచ్చరించింది. నీటి ఎద్దడి, పర్యావరణ క్షీణత, సాగు పెట్టుబడుల పెరుగుదలతో వ్యవసాయ రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని పేర్కొంది. ఈ పరిస్థితులు రైతుల జీవనోపాధికే కాకుండా ఆహార ధరలు, కుటుంబాల ఖర్చులు, ద్రవ్యోల్బణంపైనా ప్రభావం చూపనున్నాయని వెల్లడించింది. ఈ అంశాలపై సంస్థ ప్రత్యేక శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. ఎల్‌నినో కారణంగా చోటుచేసుకుంటున్న వాతావరణ మార్పులు రైతుల ఆదాయాన్ని, జీవనోపాధిని దెబ్బతీస్తున్నాయని శ్వేతపత్రం - మిగతా 3లో



ఓటు హక్కుతో పాటు సంక్షేమ పథకాలకూ ముప్పు

- ఇది ఓట్ల చోరీ కాదు.. పౌరుల హక్కుల చోరీ: రాహుల్ గాంధీ
- ఆధార్‌కు బదులుగా ఓటర్ ఐడీతో పథకాల అమలుపై అభ్యంతరం
- ఎస్ఐఆర్‌తో ఓటర్ల పేర్ల తొలగింపుపై కాంగ్రెస్ ఆందోళన
- కాలుష్యం, ధరల పెరుగుదలపైనా కేంద్రంపై జైరాం రమేశ్ విమర్శలు


పాత విద్యుత్ వినియోగానికి కొత్త బాదుడు



- వాడిన కరెంటుకు ఇప్పుడు బిల్లుల మోత
- తెలంగాణ వినియోగదారులపై ట్రూ అప్ భారం
- నవంబర్‌లో యూనిట్‌కు 30 పైసలు.. డిసెంబర్ నుంచి 50 పైసలు
- 29 నెలల పాటు వసూళ్లు.. హైదరాబాద్ వాటా రూ.2,533 కోట్లు
- ఇల్లు మారిన అద్దెదారులకూ పాత వినియోగం ఛార్జీలు!

హైదరాబాద్

అప్పుడెప్పుడో వినియోగించిన విద్యుత్తుకు ఇప్పుడు వినియోగదారుల నుంచి అదనపు ఛార్జీల వసూళ్లు మొదలయ్యాయి. తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) ట్రూ అప్ ఛార్జీల పేరుతో నవంబర్ నెల బిల్లుల్లో అదనపు భారాన్ని మోపాయి. గతంలో వినియోగించిన విద్యుత్తుకు సంబంధించిన యూనిట్లు, వాటిపై విధించిన ట్రూ అప్ ఛార్జీల వివరాలను ప్రస్తుత బిల్లుల్లో - మిగతా 3లో



శాటిలైట్ కమ్యూనికేషన్ రంగంలో అందరికీ ఆహ్వానం

- స్టార్‌లింక్ చివరగా దరఖాస్తు చేసింది: కేంద్రం స్పష్టీకరణ
- భారత్‌లో పోటీకి పూర్తి స్వేచ్ఛ.. వినియోగదారుడే అంతిమ నిర్ణేత
- స్పెక్ట్రమ్ కేటాయింపు, ధరల ఖరారుపై కసరత్తు
- భద్రతా నిబంధనలు పూర్తి చేసిన తర్వాతే వాణిజ్య సేవలు



ఓబీసీ క్రీమీలేయర్‌లో తల్లిదండ్రుల జీతం లెక్కించొద్దు

- కేంద్రం అభ్యర్థనను తిరస్కరించిన సుప్రీంకోర్టు
- సీఎస్ఈ--2025 అభ్యర్థులకూ మార్చి తీర్పు వర్తింపు
- పాత నియామకాలు, సర్వీసు కేటాయింపులు తిరిగి తెరవాల్సిన అవసరం లేదు
- తీర్పు అమలుకు కేంద్రానికి మరో రెండు నెలల గడువు

కొడంగల్‌లో అభివృద్ధి జాతర!

-మొదటిపేజీ తరువాయి

అనంతరం వివిధ శాఖలు, సంస్థలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శిస్తారు. ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి నిర్వహించి వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, ఆధునిక సాగు పద్ధతులు, రైతుల సమస్యలపై చర్చిస్తారు. పారిశ్రామికవేత్తలతోనూ సమావేశమై పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలపై మాట్లాడతారు. అనంతరం రోడ్డు మార్గంలో కొడంగల్‌కు చేరుకుని అక్కడే బస చేస్తారు.

మహిళా సంఘాలతో సీఎం భేటీ

ఆదివారం ఉదయం కొడంగల్ నివాసం నుంచి హకీంపేటకు చేరుకునే సీఎం రేవంత్‌రెడ్డి స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమవుతారు. మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై వారితో మాట్లాడతారు.

రూ.81 కోట్లతో అయిల్‌పామ్ కర్మాగారం

లగచర్ల పారిశ్రామిక కారిడార్‌లో రూ.81 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఎకోపామ్ ఆయిల్‌పామ్ కర్మాగారానికి సీఎం శంకుస్థాపన చేయనున్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులకు ప్రాసెసింగ్ సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరిగే అవకాశం ఉంది. నాట్కో సంస్థ సీఎస్ఆర్ నిధులు రూ.4 కోట్లతో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలను ప్రారంభిస్తారు. హకీంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు.

విద్య, వైద్య, పోలీస్ మౌలిక వసతులకు ప్రాధాన్యం

బొంరాస్‌పేటలో రూ.4.79 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల, రూ.3 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను సీఎం ప్రారంభిస్తారు. కొడంగల్‌లో రూ.3.80 కోట్ల వ్యయంతో నిర్మించిన పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. దుద్యాలలో రూ.3 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్, రూ.12 కోట్లతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తారు. కోస్గిలో రూ.6 కోట్లతో నిర్మించిన సైన్స్ మ్యూజియాన్ని ప్రారంభిస్తారు. దౌల్తాబాద్ మండలం బాలంపేటలో రూ.2.35 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రూ.4.79 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రారంభించనున్నారు. ఈ నిర్మాణాలతో ఆయా ప్రాంతాల్లో విద్య, వైద్యం, పోలీసు సేవలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి.

రూ.5,060 కోట్లతో రేడియల్ రోడ్డు-2

కొడంగల్ ప్రాంతంలో రవాణా సదుపాయాలను మెరుగుపరిచే దిశగా భారీ ప్రాజెక్టుకు సీఎం శ్రీకారం చుట్టనున్నారు. కోస్గి మండలం నాచారం నుంచి కొత్వాల్‌గూడ వరకు రూ.5,060 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న రేడియల్ రోడ్డు-2కు శంకుస్థాపన చేస్తారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే ప్రాంతీయ రవాణా వ్యవస్థకు ఊతం లభించడంతో పాటు పారిశ్రామిక, ఆర్థిక కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహం లభించే అవకాశం ఉంది.

10 జిల్లాల రైతులతో భారీ బహిరంగ సభ

సోమవారం సాయంత్రం 4 గంటలకు కొడంగల్ నివాసం నుంచి హకీంపేటకు చేరుకుని సీఎం రేవంత్‌రెడ్డి రైతు బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ఈ సభకు పది జిల్లాల నుంచి దాదాపు 50 వేల మంది రైతులను సమీకరించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, మెదక్, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల, నాగర్‌కర్నూల్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల రైతులు సభకు హాజరుకానున్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై సీఎం ప్రసంగించనున్నారు.

'నేను సైతం ఇందిరమ్మ ఇంట్లో దీపావళి'

మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి దీపావళి పండుగ జరుపుకోనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. గురువారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఈ విషయాన్ని ప్రకటించారు. పండుగ వేళ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సొంతింటి సంతోషంలో తానూ భాగస్వామిని కానున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు కూడా ఇందిరమ్మ ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులతో కలిసి దీపావళి జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మొత్తంగా మూడు రోజుల కొడంగల్ పర్యటనలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో పాటు రైతులు, మహిళలు, పారిశ్రామికవేత్తలతో సీఎం సమావేశాలు నిర్వహించనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

పాత విద్యుత్ వినియోగానికి కొత్త బాదుడు

-మొదటిపేజీ తరువాయి

పొందుపరిచాయి. ఇప్పటికే వర్షాలు లేక విద్యుత్ వినియోగం పెరిగి బిల్లులు అధికంగా వస్తున్నాయని ఆందోళన చెందుతున్న వినియోగదారులకు ఈ అదనపు ఛార్జీలు మరింత భారంగా మారాయి.

హైదరాబాద్ పరిధిలోనే భారీ భారం

కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో ప్రస్తుతం 63.51 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో 53.06 లక్షలు గృహ కనెక్షన్లు కాగా, 8.60 లక్షలు వాణిజ్య కనెక్షన్లు. మిగిలినవి హెచ్‌టీ, ఇతర ప్రభుత్వ విభాగాల కనెక్షన్లు. 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో ఈ పరిధిలో సుమారు 57 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉండేవి. ఆ రెండేళ్లలో వ్యవసాయ అవసరాలు మినహాయించి విద్యుత్ కొనుగోళ్లకు చేసిన అదనపు వ్యయాన్ని ట్రూ అప్ ఛార్జీల రూపంలో వసూలు చేసేందుకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్‌సీ) ఆమోదం తెలిపింది. టీజీఎన్‌పీడీసీఎల్ పరిధిలో మొత్తం రూ.4,222.93 కోట్ల వసూళ్లకు అనుమతి లభించగా, అందులో క్యూర్ పరిధి వాటా 60 శాతంగా ఉంది. ఈ లెక్కన హైదరాబాద్ వినియోగదారులపై రూ.2,533 కోట్లకు పైగా భారం పడనుంది.

29 నెలల పాటు వసూళ్లు

ట్రూ అప్ ఛార్జీలను 29 నెలల పాటు వినియోగదారుల నుంచి వసూలు చేయనున్నారు. సగటున నెలకు రూ.87 కోట్లకు పైగా వసూలయ్యే అవకాశం ఉంది. నవంబర్ నెల బిల్లుల్లో గతంలో వినియోగించిన ప్రతి యూనిట్‌పై 30 పైసల చొప్పున అదనపు ఛార్జీ విధించారు. డిసెంబర్ నుంచి ఈ మొత్తం యూనిట్‌కు 50 పైసలకు పెరగనుంది. దీంతో వచ్చే నెల నుంచి విద్యుత్ బిల్లులు మరింత పెరిగే అవకాశముంది.



గేటెడ్ కమ్యూనిటీలకు లక్షల్లో బిల్లులు

ట్రూ అప్ ఛార్జీల ప్రభావం గేటెడ్ కమ్యూనిటీలపై భారీగా కనిపిస్తోంది. గచ్చిబౌలిలోని మై హోమ్ విహంగకు నవంబర్ నెలలోనే రూ.2.39 లక్షల ట్రూ అప్ ఛార్జీలు విధించినట్లు సమాచారం. ఐటీ కారిడార్‌లోని పలు భారీ నివాస సముదాయాలకు కూడా లక్షల రూపాయల్లో అదనపు బిల్లులు రావడం నివాసితుల్లో ఆందోళన కలిగిస్తోంది. డిసెంబర్ నుంచి యూనిట్ ఛార్జీ పెరగనుండటంతో ఈ భారం మరింత అధికం కానుంది.

అద్దెదారులకు తీరని తిప్పలు

ట్రూ అప్ ఛార్జీల విధానం అద్దెకు నివసించే వారిని మరింత ఇబ్బందులకు గురిచేస్తోంది. హైదరాబాద్‌లో ఉద్యోగ, ఉపాధి అవసరాల కోసం తరచూ ఇళ్లు మారే వారు అధికంగా ఉంటారు. 2022-23లో ఒక ఇంట్లో విద్యుత్ వినియోగించిన వ్యక్తి ప్రస్తుతం అక్కడ ఉండకపోవచ్చు. అయినప్పటికీ అప్పటి వినియోగానికి సంబంధించిన అదనపు ఛార్జీలు ఇప్పుడు అదే విద్యుత్ కనెక్షన్ బిల్లులో చేరుతున్నాయి. దీంతో ప్రస్తుతం ఆ ఇంట్లో ఉంటున్న అద్దెదారులు గతంలో వేరే వారు వినియోగించిన విద్యుత్తుకు కూడా చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అంశం అద్దెదారులు, ఇంటి యజమానుల మధ్య వాగ్వాదాలకు దారితీస్తోంది. అసలు విద్యుత్తు వినియోగించిన వారు ఒకరైతే, ఇప్పుడు ఆ అదనపు భారం మోస్తున్నది మరొకరన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

బీసీ స్టడీ సర్కిల్ విద్యార్థుల స్టైపెండ్ పెంపు

హైదరాబాద్: తెలంగాణలోని చదువుకున్న నిరుద్యోగ యువతలో చాలామందికి కేంద్ర ప్రభుత్వంలో గానీ రాష్ట్ర ప్రభుత్వంలో గానీ ఉద్యోగాలు సాధించాలనేది ఒక చిరకాల స్వప్నం. ఆ స్వప్నాన్ని సాధించే దిశగా తెలంగాణ యువత చేస్తున్న ప్రయత్నాలను మరింత ప్రోత్సహించే విధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12 బీసీ స్టడీ సర్కిల్‌లలో పోటీ పరీక్షలకు కోచింగ్‌ను తీసుకుంటున్న విద్యార్థులకు అందించే స్టైపెండ్ మొత్తాన్ని పెంచామని, ఇది కాంగ్రెస్ నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో నిరుద్యోగ యువతకు అందిస్తున్న ఆర్థిక చేయూత అని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలియచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 12 బీసీ స్టడీ సర్కిల్ లను నిర్వహిస్తున్నామని వీటి ద్వారా ప్రతి ఏటా ఔత్సాహిక యువతీయువకులకు మెరిట్ ప్రాతిపదికన పోటీ పరీక్షలకు సంబంధించిన ఉచిత కోచింగ్ సౌకర్యాన్ని అందిస్తున్నామని ఈ స్టడీ సర్కిల్‌లో కోచింగ్ తీసుకుంటున్న యువతీ యువకులకు ప్రభుత్వపరంగా అందజేసే స్టైపెండ్‌ను గతంలో ఎన్నడూ లేనివిధంగా పెంచామని, ఇది నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థికపరమైన వెసులుబాటుని, పోటీ పరీక్షల సన్నద్ధత కు సంబంధించిన పూర్తి సహకారాన్ని అందిస్తుందని కనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యువత తమ కలల్ని నిజం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.



యూపీఎస్సీ సివిల్స్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ కు ఎంపికైన యువతీయువకుల నెలవారీ స్టైపెండ్ ను ప్రస్తుతం ఉన్న 5 వేల నుంచి 7 వేలకు పెంచామని, బుక్ ఫండ్ పేరిట ప్రతియేటా ఒకసారి ఇస్తున్న మొత్తాన్ని 5 వేల రూపాయల నుంచి 10 వేల రూపాయలకు పెంచామని, ఇక తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే గ్రూప్ వన్, టు, త్రీ, ఫోర్, బ్యాంకింగ్ సర్వీస్, రైల్వే రిక్రూట్‌మెంట్, స్టాఫ్ సెలక్షన్ ఉద్యోగాలకు ఉద్దేశించిన ఫౌండేషన్ కోర్సు లో కోచింగ్ తీసుకుంటున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఇప్పటివరకూ ఇస్తున్న స్టైపెండ్ నెలకు 1000 రూపాయలను, 1500 రూపాయలకు ఈ నవంబర్ నెల నుంచి పెంచామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. అలాగే, యుపీఎస్సీ సివిల్ సర్వీసు పరీక్ష లలో విజయానికి నిరంతర అధ్యయనం, కొన్ని సంవత్సరాల నిరంతర సాధన అవసరమని, అందుకే బీసీ స్టడీ సర్కిల్ చరిత్ర లో మొదటిసారిగా గత 2సంవత్సరాలలో బీసీ స్టడీ సర్కిల్ లో సివిల్ సర్వీసుల ఫ్రీ కోచింగ్ తీసుకున్న పూర్వ విద్యార్థులకు మరింత పటిష్టమైన ప్రిపరేషన్ అందించేందుకు తాజా అభ్యర్థులతో సమానమైన స్టైపెండ్ ను ఇస్తూ మళ్ళీ ప్రవేశం కల్పిస్తున్నామని, దీని కోసం వారికి యూపీ ఎస్ సీ తరహాలో స్క్రీనింగ్ పరీక్షను నిర్వహించి ఎంపిక చేసామని, ఇది పేద, బలహీన వర్గాల నిరుద్యోగ యువతకు కొండంత ధైర్యాన్ని ఇస్తుందని, వారికి కావాల్సిన కోచింగ్, మెంటర్‌షిప్ తో పాటు ఆర్థిక సహాయం అంది, వారు తమ పూర్తి సమయాన్ని పోటీ పరీక్షల పైననే కేటాయించే అవకాశం దొరుకుతుందని ఆయన వివరించారు. బీసీ స్టడీ సర్కిల్లో కోచింగ్ తీసుకుంటున్న యువతీ యువకులలో సివిల్ సర్వీసెస్ సాధించే దిశగా చేయాల్సిన ప్రయత్నాలపై ఇటీవల ఒక నిపుణుల కమిటీని నియమించామని, ఆ కమిటీ బీసీ స్టడీ సర్కిల్ ల అభివృద్ధికి, మెరుగైన సేవలు అందించేందుకు ఎన్నో సూచనలు చేసిందని, వాటిలో ప్రధానమైన సూచన అయిన స్టైపెండ్ పెంపుదలను తక్షణమే అమలు చేసామని, బీసీ స్టడీ సర్కిల్లో మరిన్ని మెరుగైన సేవలందించేందుకు కమిటీ చేసిన సూచనల అన్నిటినీ పరిశీలించామని, వాటన్నిటినీ అమలు చేసే దిశగా ఆదేశాలు ఇచ్చామని ఆయన అన్నారు.

ప్రతి బిసి స్టడీ సర్కిల్ భవనంలోని గోడలపై పోటీ పరీక్షలకు సంబంధించిన విజ్ఞాన విషయాలను, గ్రాఫ్ లు, మ్యాప్ లను పెయింటింగ్ రూపంలో వేయాలని, హైదరాబాదు బీసీ స్టడీ సర్కిల్లో మెట్ల మీద, గోడలపైన అంతటా పోటీ పరీక్షల్లో సాధారణంగా అడిగే చరిత్ర, జాగ్రఫీ, భారత రాజ్యాంగం, ఎకానమీ, సైన్స్ అండ్ టెక్నాలజీ కి సంబంధించిన ఎన్నో విశేషాలని పెయింటింగ్ రూపంలో గోడలపై అలంకరించి అందంగా ముస్తాబు చేశారని, దీనివల్ల తరగతి గదిలో లేని ఇతర సమయాల్లో కూడా ఆ పరిసరాల్లో ఉండే ఈ జ్ఞానపరమైన అంశాలను చూడటం ద్వారా విద్యార్థులు జ్ఞానాన్ని ఆర్జిస్తారని, మరింత గుర్తుపెట్టుకుంటారని, ఇలా గోడలు కూడా జ్ఞానాన్ని బోధించే తరహాలో రూపొందించిన విధానాన్ని ఆయన ప్రశంసించారు. ప్రతి బిసి స్టడీ సర్కిల్ సొంత భవనాలలో స్టడీ రూమ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జా, కమిషనర్ శ్రీమతి బాల మాయా దేవి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ ఇతరులు పాల్గొన్నారు.

అన్నదాత సహా అందరికీ ముప్పే!



-మొదటిపేజీ తరువాయి

పేర్కొంది. వర్షాభావ పరిస్థితులతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, కరవు ప్రభావం క్రమంగా పట్టణ ప్రాంతాలపైనా కనిపిస్తోందని తెలిపింది. పొలం నుంచి మార్కెట్ వరకు పంటల సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తమవుతోందని వివరించింది. వ్యవసాయ దిగుబడులు తగ్గడం, ఉత్పత్తి వ్యయాలు పెరగడం వల్ల ఆహార పదార్థాల ధరలు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఇది సామాన్యుల గృహ బడ్జెట్లపై భారం మోపడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థపైనా ప్రభావం చూపుతుందని విశ్లేషించింది.

ఆరు రాష్ట్రాల్లో కరవు ప్రకటన

ఎల్‌నినో ప్రభావంతో దేశ ఆహార సరఫరా వ్యవస్థకు ముప్పు ఏర్పడిందని క్లైమేట్ ట్రెండ్స్ తెలిపింది. ఇప్పటికే ఆరు రాష్ట్రాలు కరవును ప్రకటించాయని పేర్కొంది. అయితే ఇతర రాష్ట్రాల్లో కరవు పరిస్థితులు లేవని దీని అర్థం కాదని స్పష్టం చేసింది. కరవు ప్రకటిస్తే పెట్టుబడులపై ప్రభావం పడుతుందనే ఆందోళనతో కొన్ని రాష్ట్రాలు అధికారిక ప్రకటనకు వెనుకాడుతున్నాయని నివేదిక అభిప్రాయపడింది.

పంటలు పాడవుతున్నా.. నిల్వ సదుపాయాలు అంతంతే

కరవు కారణంగా భూములు సాగుకు అనుకూలత కోల్పోతే రైతు కుటుంబాలు జీవనోపాధిని కోల్పోయే ప్రమాదం ఉందని నివేదిక హెచ్చరించింది. ఇది వ్యవసాయ రంగానికే పరిమితం కాకుండా విస్తృత ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తుందని పేర్కొంది. కరవును కేవలం వ్యవసాయ సమస్యగా కాకుండా వ్యవస్థాగత సవాలుగా చూడాలని సూచించింది. దేశంలో పండ్లు, కూరగాయల్లో దాదాపు 40 శాతం వినియోగదారులకు చేరకముందే పాడైపోతున్నాయని వెల్లడించింది. తాజా వ్యవసాయ ఉత్పత్తుల్లో కేవలం నాలుగు శాతానికే కోల్డ్ చైన్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపింది. నిల్వ, రవాణా సౌకర్యాల కొరత కూడా రైతులకు నష్టాలను పెంచుతోందని వివరించింది.

ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వాలి

వ్యవసాయ విధానాలు కేవలం దిగుబడుల పెంపుపైనే కాకుండా నేల ఆరోగ్య పరిరక్షణపైనా దృష్టి సారించాలని క్లైమేట్ ట్రెండ్స్ సూచించింది. రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించి, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని పేర్కొంది. చిన్న, సన్నకారు రైతులకు తగిన ఆర్థిక సహాయం అందించాలని సిఫార్సు చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాలను ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా తీసుకోవాలని సూచించింది.

నివేదికలోని కీలక సిఫార్సులు

పండ్లు, కూరగాయల నిల్వ కోసం కోల్డ్ చైన్ వ్యవస్థను విస్తరించాలి. ప్రభుత్వాలు ఈ రంగంలో పెట్టుబడులు పెంచాలి. రైతు సమాఖ్యలు, సహకార సంస్థల్లో సంస్కరణలు చేపట్టి పొలం నుంచి మార్కెట్ వరకు సరఫరా వ్యవస్థను బలోపేతం చేయాలి. రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై శిక్షణ, అవసరమైన సౌకర్యాలు కల్పించాలి. పంట ఉత్పత్తులను విక్రయించేందుకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించాలి. కౌలు రైతులతో సహా అర్హులైన రైతులందరినీ పంట, వాతావరణ ఆధారిత బీమా పథకాల పరిధిలోకి తీసుకురావాలి. మండల స్థాయిలో వాతావరణ సలహాలు, కరవు ప్రమాద అంచనాలు, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. జీవ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించి, వాటికీ తగిన రాయితీలు కల్పించాలి. వ్యవసాయ బడ్జెట్‌లో ప్రకృతి వ్యవసాయానికి ప్రత్యేక కేటాయింపులు చేయాలి. పంట నష్ట పరిహారాన్ని పొలం వరకే పరిమితం చేయకుండా, ఉత్పత్తి మార్కెట్‌కు చేరే వరకు సరఫరా వ్యవస్థ అంతటా భద్రత కల్పించాలి. వాతావరణ మార్పుల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వ్యవసాయ విధానాల్లో సమగ్ర మార్పులు అవసరమని క్లైమేట్ ట్రెండ్స్ శ్వేతపత్రం స్పష్టం చేసింది. రైతుల ఆదాయ భద్రతతో పాటు ఆహార సరఫరా వ్యవస్థను కాపాడేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలు చేపట్టాలని సూచించింది.

హౌసింగ్ బోర్డుకు సుప్రీం డెడ్‌లైన్



-మొదటిపేజీ తరువాయి

అన్ని ప్రక్రియలను ఈ నెల 23లోగా పూర్తి చేయాలని ధర్మాసనం ఆదేశించింది. రిజిస్ట్రేషన్లు పూర్తిచేసే విషయంలో ఇకపై జాప్యం చేయడానికి వీల్లేదని స్పష్టమైన గడువు విధించింది. అయితే ఈ ఆస్తులను లబ్ధిదారులు లేదా హౌసింగ్ బోర్డు ఇతర వ్యక్తులకు విక్రయించడానికి, బదిలీ చేయడానికి అనుమతి లేదని పేర్కొంది.

మూడో పక్షానికి హక్కులు వద్దు

ఈ కేసులో తుది తీర్పు వెలువడే వరకు సంబంధిత ఆస్తులపై మూడో పక్షానికి ఎలాంటి హక్కులు కల్పించరాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని ఒకవైపు ఆదేశిస్తూనే, మరోవైపు ఆస్తుల క్రయవిక్రయాలపై నియంత్రణలు విధించింది. తద్వారా కేసు తుది పరిష్కారం అయ్యే వరకు ఆస్తుల విషయంలో కొత్త వివాదాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంది.

దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాదం

తెలంగాణ హౌసింగ్ బోర్డు చేపట్టిన పలు ప్రాజెక్టుల్లో రిజిస్ట్రేషన్లు దశాబ్దానికి పైగా పెండింగ్‌లో ఉన్నాయి. సుమారు 10 నుంచి 15 ఏళ్ల క్రితమే పలువురు లబ్ధిదారులు ఫ్లాట్లను బుక్ చేసుకున్నారు. కొనుగోలు ఒప్పందాల ప్రకారం చాలామంది 2011 నాటికే పూర్తి మొత్తాన్ని చెల్లించినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ హౌసింగ్ బోర్డు, నిర్మాణ సంస్థలు, డెవలపర్ల మధ్య వివాదాలు, మూడో పక్ష లావాదేవీల కారణంగా రిజిస్ట్రేషన్లు పూర్తికాలేదు.

లబ్ధిదారులకు ఊరట

రిజిస్ట్రేషన్ల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు ఊరటనిచ్చే అంశంగా మారాయి. ఈ నెల 23లోగా ప్రక్రియ పూర్తి చేయాలన్న గడువుతో హౌసింగ్ బోర్డుపై బాధ్యత పెరిగింది. అయితే తుది తీర్పు వచ్చే వరకు ఆస్తుల బదిలీలపై ఆంక్షలు కొనసాగనున్నాయి.

రౌడీ షీటర్ల లపై ఉక్కు పాదం

- అర్ధరాత్రి ఆకస్మికంగా రౌడీ షీటర్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ.
- ప్రవర్తన మార్చుకొని సత్ప్రవర్తనతో మెలగాలని సూచన.
- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరిక.
- పట్టణంలోని కొలిపుర, రవీంద్ర నగర్, చిలుకూరి లక్ష్మీ నగర్ లలో ఉన్న రౌడీ శీటర్ల ఇళ్లలో ఆకస్మిక తనిఖీ
- అర్ధరాత్రి 11 నుండి 12 సమయంలో స్పెషల్ ఆపరేషన్
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్



సికె.న్యూస్. అదిలాబాద్:జిల్లా ప్రజలకు ప్రశాంత వాతావరణం శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా రక్షించడం పోలీసుల బాధ్యతగా అర్ధరాత్రి ఆకస్మికంగా రౌడీ షీటర్ల తనిఖీ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ చేపట్టడం జరిగింది.గురువారం అర్ధరాత్రి 11 గంటల నుండి 12 గంటల సమయంలో ఆదిలాబాద్ పట్టణంలోని ప్రధాన కూడళ్లను మరియు పూరవీధులను సందర్శిస్తూ, ప్రజలకు సమస్యలు తెచ్చే రౌడీషీటర్ల ఇళ్లను తనిఖీ చేయడం జరిగింది. ఇంట్లోనే ఉన్న రౌడీలను పరిశీలించి వారి నేరచరిత్ర ప్రస్తుత, జీవనశైలి, ఉపాధి పరిస్థితులు, సామాజిక వ్యవహార ధోరణులపై ఆరా తీశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సన్మార్గంలో ప్రయాణించాలని, తిరిగి నేరాలు చేయాలనే ఆలోచన వస్తే జైలు తప్పదని హెచ్చరించారు. పట్టణంలోని కొలిపుర, రవీంద్ర నగర్, చిలుకూరి లక్ష్మీ నగర్ నందు గల రౌడీషీటర్ ఇళ్లను పరిశీలించి వారిని తనిఖీ చేయడం జరిగింది. పట్టణంలో పరిశీలించడం జరిగింది. పట్టణంలో సంచరిస్తున్న వారిని తనిఖీ చేసి మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న వారి వాహనాలను జప్తు చేయడం జరిగింది. అర్ధరాత్రి రోడ్లపై తిరిగే వారిని కట్టడి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు సిబ్బంది, ఎస్ఐ నాగనాథ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం,

- ముఖ్య అతిథి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు,





సీ కే న్యూస్ చేగుంట:చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలోనీ పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు సరిగా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. అయినా కష్టపడి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని అన్నారు.రాబోయే రబీ సీజన్ లో రైతులు ప్రభుత్వం సూచించిన ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని, ఆయన సూచించారు. నీటి కొరత ఉన్న దృష్ట్యా వరికి బదులుగా శనగ, మినుము, పెసర, జొన్న, మొక్కజొన్న, ఆవాలు, పొద్దుతిరుగుడు వంటి తక్కువ నీరు అవసరమయ్యే ఆరుతడి పంటలు వేసుకుంటే నష్టం తగ్గి లాభం వస్తుందని చెప్పారు.

అధికారులు చెప్పిన పంటలను వేసుకుని, ప్రభుత్వ సూచనలు పాటిస్తే రైతులకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాశబోయిన భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు, పిఎసిఎస్ చైర్మన్ పరమేష్, సర్పంచ్ నరసింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ముజామిల్, ఆంజనేయులు, పిఏసిఎస్ డైరెక్టర్ కుమార్, సీఈవో సత్యనారాయణ, సర్పంచ్ సాయి, యూత్ నాయకులు శ్రీకాంత్, సాయిబాబా, శంకర్, కాంగ్రెస్ నాయకులు పూర్ర ఆగం, మహేష్, రాజు, వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

ఆదివాసీ సంప్రదాయాలకు పుట్టినిల్లు ఆదిలాబాద్ జిల్లా గిరిజన పల్లెలు..!!



సికె.న్యూస్. ప్రతినిధి ఆదిలాబాద్:దండారి (గుస్సాడి) ఉత్సవాల్లో పాల్గొని సంప్రదాయ నృత్యాలు చేసిన బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలకు నెలవు మన ఆదిలాబాద్ జిల్లా ఆదివాసీ పల్లెలు. తరతరాలుగా వస్తున్న ఆచారాలు, సంప్రదాయాలు, కళలకు ఆదివాసీ గూడాలు పుట్టినిల్లుగా నిలుస్తున్నాయి.

ఉత్తర తెలంగాణలోనే అతిపెద్ద ఆదివాసీ పండుగగా పేరుగాంచిన దండారి (గుస్సాడి) ఉత్సవాలు ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి.

ఈ రోజు తలమడుగు మండలంలోని పాల్సి-ఖ గ్రామంలో గ్రామస్థుల ఆహ్వానం మేరకు నిర్వహించిన దండారి (గుస్సాడి) ఉత్సవాల్లో గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు ఆదివాసీ కళాకారులతో కలిసి సంప్రదాయ దండారి నృత్యాలు చేస్తూ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు వివిధ గ్రామాల పటేలు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.!!

అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని, దండారి ఉత్సవాలు వారి ఐక్యతకు, కళా వైభవానికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలని అన్నారు. ఇలాంటి గొప్ప సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు.

ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడమే కాకుండా వాటి విశిష్టతను ప్రపంచానికి చాటిచెప్పాలని ఆకాంక్షించారు.

రెడ్డిపల్లిలో ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు,

- నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో మహా పూజ,



సీ కే న్యూస్ చేగుంట:నాయి బ్రాహ్మణ సంగం ఆధ్వర్యంలో, చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో ఆయుర్వేదానికి అధిపతి, ఆరోగ్య ప్రదాత అయిన శ్రీ ధన్వంతరి స్వామి జయంతిని పురస్కరించుకొని రెడ్డిపల్లి గ్రామంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ ధన్వంతరి మహా పూజ ఘనంగా నిర్వహించనున్నారు.కార్యక్రమ నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం, క్షీరసాగర మథనంలో అమృత కలశంతో ఉద్భవించిన వైద్య నారాయణుని జయంతి సందర్భంగా 06/11/2026, ఉదయం 10 గంటలకు రెడ్డిపల్లి గ్రామ దేవాలయ ప్రాంగణంలో ఈ పూజ జరుగుతుంది. లోక కళ్యాణార్థం, సర్వ ప్రాణకోటి ఆరోగ్య సిద్ధి కొరకు, గ్రామ ప్రజల దీర్ఘాయుష్షు కోసం ప్రత్యేక పూజలు, ఆయుష్య హోమం నిర్వహిస్తారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చిన్నషన నరసింహ. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తాడేపు వెంగళరావు.నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మియాపూరం రాజు . ఉప సర్పంచ్ ఉప్పు స్వామి. మాజీ సర్పంచ్ మంద బాలచందర్. నరసింహారెడ్డి. గోవింద్. తిమ్మాయపల్లి సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ. మాజీఎంపీటీసీ కోయల్ కార్ హరిశంకర్. బోర్ల రవీందర్. తిగుళ్ల దాము. తోట కిషన్. శ్రీనివాస్ గౌడ్. ఉపాధ్యక్షులు మియాపురం మహేష్. ఆర్గనైజర్ ఆంజనేయులు. కోశాధికారి శ్రీనివాస్. కార్యదర్శి మియాపురం సిద్దు. సంఘం కార్యవర్గ సభ్యులు కుమార్.శేఖర్ శంకర్. కిష్టయ్య. చేగుంట నాయి బ్రాహ్మణ సంఘం ప్రెసిడెంట్ మధు. కుమార్. మియాపురం మధు. సుధాకర్.ప్రజలు, బంధుమిత్రులు, ఆరోగ్య శ్రేయోభిలాషులు కుటుంబ సమేతంగా హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు కోరారు.

దివ్యాంగుల విజ్ఞాన్ స్పెషల్ స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్ -- ముఖ్య అతిథిగా పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారు



సికె.న్యూస్. ప్రతినిధి ఆదిలాబాద్:విద్యార్థుల ప్రతిభ అభినందనీయం -- ఇలాంటి కార్యక్రమాలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని, స్వతంత్రంగా ఎదగాలనే తపనను పెంపొందిస్తాయి: డా. నరేష్ జాదవ్ గారుఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కైలాస్ నగర్‌లో, విజయ డైరీ సమీపంలో ఉన్న దివ్యాంగుల విజ్ఞాన్ స్పెషల్ స్కూల్‌లో ఈరోజు నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాల స్టాళ్లను ఆయన సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించారు. వారు స్వయంగా తయారుచేసిన ఆహార పదార్థాలను పరిశీలించి, వారి ప్రతిభను, సృజనాత్మకతను, చొరవను ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం డా. నరేష్ జాదవ్ గారు మాట్లాడుతూ, దివ్యాంగులైన విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్య అంటే కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సామాజిక స్పృహ, సృజనాత్మకత, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు.ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సమాజంలో సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, వారిని జాలితో కాకుండా ప్రోత్సాహంతో, గౌరవంతో చూడాలని అన్నారు. సరైన ప్రోత్సాహం, మంచి విద్య, తగిన అవకాశాలు కల్పిస్తే దివ్యాంగ విద్యార్థులు సైతం అన్ని రంగాల్లో అద్భుత విజయాలు సాధించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించి, వారిని ప్రోత్సహించే విధంగా ఫుడ్ ఫెస్టివల్ వంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని, ప్రిన్సిపాల్ గారిని డా. నరేష్ జాదవ్ గారు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ గారు, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ గంద్రత్ సుజాత గారు, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ పార్టీ పునర్నిర్మాణానికి కార్యకర్తలు కృషి చేయాలి



సికె.న్యూస్.ఆదిలాబాద్:శాఖలు, మండల కమిటీలను బలోపేతం చేసి జిల్లా నూతన కమిటీ నిర్మాణానికి సిద్ధం కావాలి: సీపీఐ జిల్లా కన్వీనర్ ఎస్. విలాస్ఈ రోజు బోథ్ నియోజకవర్గ పరిధిలోని బోథ్, ఇచ్చోడ, బజార్ హత్నూర్, నేరడిగొండ, గుడిహత్నూర్, సిరికొండ, మండలాల సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం ఇచ్చోడ మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్లో కామ్రేడ్ కళ్లేపెల్లి గంగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కామ్రేడ్ ఎస్. విలాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్. విలాస్ మాట్లాడుతూ, గత నెల 12వ తేదీన నిర్వహించిన సీపీఐ ఆదిలాబాద్ జిల్లా విస్తృతస్థాయి కౌన్సిల్ సమావేశంలో పూర్తిస్థాయి చర్చల అనంతరం సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ కళావేణ శంకర్ సమక్షంలో ఆదిలాబాద్ జిల్లా కమిటీని రద్దు చేసినట్లు తెలిపారు.జిల్లాలో పార్టీని తిరిగి పునర్నిర్మించేందుకు పార్టీ సభ్యులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో పార్టీ శాఖలను బలోపేతం చేయడంతో పాటు మండల కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని, శాఖల మహాసభలను నిర్వహించి పార్టీ సభ్యత్వాన్ని పెంచాలని సూచించారు. డిసెంబర్ 26 నాటికి సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేసి రాష్ట్ర సమితికి వివరాలు అందించాలని తెలిపారు. పార్టీ సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూ, కమ్యూనిస్టు సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటుందని పేర్కొన్న ఆయన, జిల్లాలో జనసేవాదళ్‌ను నిర్మించడంతో పాటు కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రజానాట్యమండలి, ఇతర ప్రజా సంఘాలను బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండలాల వారీగా బాధ్యులకు బాధ్యతలు అప్పగించామని, వారు తమకు కేటాయించిన మండలాల్లో పర్యటించి పార్టీ శాఖలను బలోపేతం చేయాలని సూచించారు.అలాగే, 2027 సంవత్సరానికి సంబంధించిన పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను పార్టీ ఆవిర్భావ దినోత్సవమైన డిసెంబర్ 26లోగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.రాజకీయ అంశాలపై మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (ూ×=), ఎన్నికల వ్యవస్థకు సంబంధించిన అంశాలపై సీపీఐ తన అభ్యంతరాలను వ్యక్తం చేస్తోందని తెలిపారు. ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లా వెనుకబాటుతనాన్ని తొలగించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ూ×ఖజ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ భారత గోవర్ధన్, ూ×ఖజ ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సిర్ర దేవేందర్, జూ× మండలాల నాయకులు ూఖ ఉస్మాన్, సునీత, లక్ష్మి, అశోక్, కట్ట శంకర్, ఎం. అమృత్, గంగన్న, సంతోష్, వెంకటేష్, రవి అఫ్రోజ్, పెద్దమ్మ, పుండాలిక్, తదితరులు పాల్గొన్నారు.

గన్ని బ్యాగుల డబ్బులు విడుదల



సికె.న్యూస్.బోథ్:గత రబీ సీజన్లో రైతులు మొక్కజొన్న అమ్మకాల సందర్భంగా సొంతంగా కొనుగోలు చేసిన గన్ని బ్యాగుల డబ్బులు విడుదలైనట్టు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి తెలిపారు ఈరోజు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ మహేష్ కుమార్ కు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి రైతుల ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతి పత్రం అందించారు బోథ్ వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బోథ్ మండలంలో 29,399 బ్యాగులకు గాను 6,50,011.89 రూపాయలు సోనాల మండల పరిధిలో 12152 బ్యాగులకు గాను 2,68,680.72 రూపాయలుజిల్లా వ్యాప్తంగా 11,44,081.95 రూపాయలు విడుదలైనట్లు తెలిపారురైతులెవరు దళారుల మాయలో పడి తమ పంటను తక్కువ ధరలు అమ్ముకోవద్దని రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని తెలిపారురెండు మూడు రోజుల్లో జొన్న పంటకు సంబంధించిన గన్ని బ్యాగుల డబ్బులు కూడా విడుదల అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు

హలో రైతన్న ఛలో నిర్మల్ రైతు గర్జన.!!

- చలో నిర్మల్ రైతు గర్జన సభ పోస్టర్లను ఆవిష్కరించిన బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్..!!
- బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎంపీ బాల్క సుమన్‌తో కలిసి పోస్టర్ల ఆవిష్కరణ



సికె.న్యూస్. అదిలాబాద్:నిర్మల్ జిల్లా కేంద్రంలోని కొండాపూర్‌లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన కార్యక్రమంలో చలో నిర్మల్ రైతు గర్జన సభ పోస్టర్లను బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు ఆవిష్కరించారు.!!ఈ కార్యక్రమంలో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎంపీ బాల్క సుమన్ గార్లతో కలిసి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు రైతు గర్జన సభ పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా రాబోయే రైతు గర్జన సభను విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.!!

ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాంకిషన్ రెడ్డి, ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్యామసుందర్, ముధోల్ నియోజకవర్గ సమన్వయకర్త రమాదేవి, విలాస్ గదేవర్, కిరణ్ కొమ్రేవార్, పట్టణ అధ్యక్షులు రాము, అయ్యసగారి రాజేందర్, శ్రీకాంత్ యాదవ్, సల్మాన్‌తో పాటు పలువురు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.!!

ఆదివాసీ హక్కులు, చట్టాల పరిరక్షణకు ప్రతి కార్యకర్త ఉద్యమించాలి



ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు సొంది మల్లు దొర

సి కె న్యూస్ ప్రతినిధి ఇల్లందు నవంబర్ 06:ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఇల్లందు మండల శాఖ ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం గౌరవ సలహాదారులు కొరస కోటయ్య, మండల అధ్యక్షులు మీసాల రామచందర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సొంది మల్లు దొర పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీల హక్కులను, చట్టాలను, రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక రక్షణలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఆదివాసీపై ఉందని అన్నారు. ముఖ్యంగా ఆదివాసీ సంఘాల నాయకులు, మండల స్థాయి కమిటీ సభ్యులు, గ్రామస్థాయి కార్యకర్తలు ఆదివాసీ హక్కుల పరిరక్షణలో క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

ఆదివాసీల హక్కుల కోసం రాజ్యాంగం కల్పించిన ఐదవ షెడ్యూల్,1/70 భూ బదలాయింపు నియంత్రణ చట్టం,పీసా చట్టం,అటవీ హక్కుల చట్టం వంటి చట్టాలపై ప్రతి కార్యకర్తకు పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. ఈ చట్టాలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ఆదివాసీ గ్రామాల్లో ఆచరణలో అమలయ్యేలా నిరంతరం కృషి చేయాలని సూచించారు.

1/70 చట్టం ఆదివాసీల భూములకు రక్షణ కవచం వంటిదని,ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అటవీ భూములపై ఆదివాసీలకు ఉన్న హక్కులను, గ్రామసభల అధికారాలను, సంప్రదాయ ఆచార వ్యవహారాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలు, విద్య, వైద్యం, ఉపాధి, భూమి, అటవీ హక్కుల విషయంలో ఆదివాసీలకు న్యాయం జరిగేలా ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ యువత విద్యావంతులై తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలని, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఇప్పటివరకు ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక ఉద్యమాలు, పోరాటాలు జరిగినప్పటికీ ఇంకా పరిష్కారం కాని సమస్యలు ఎన్నో ఉన్నాయని అన్నారు. అందువల్ల వ్యక్తిగత ప్రయోజనాలకు అతీతంగా సంఘటితంగా పనిచేస్తూ ఆదివాసీ సమాజ ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగాలని తెలిపారు.

ప్రతి మండల కమిటీ గ్రామస్థాయిలో పర్యటించి ఆదివాసీ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని, వారి సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.ఆదివాసీల ఐక్యతే మన బలం, హక్కుల పరిరక్షణే మన లక్ష్యం కావాలని అన్నారు.

ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ సలహాదారులు చీమల వెంకటేశ్వర్లు (జవీ) ఉపాధ్యక్షులు ఊకే చేతన్య, ప్రధాన కార్యదర్శి చింత ఉపేందర్, కార్యదర్శి సనప గోవర్ధన్ ,ూూూ జిల్లా మహిళా నాయకురాలు మోకాళ్ళ ముత్తమ్మ, ఈప రమణ, ,ూూూ ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి అరెం లక్ష్మీనారాయణ ఆదివాసి సంక్షేమ పరిషత్ ఇల్లందు మండల కమిటీ నాయకులు, ప్రధాన కార్యదర్శి ఈసం హరీష్ చీమల ప్రసాద్ మహిళా నాయకురాలు సోది గౌతమి ఈసాల రవిబాబు కుంజ హేమలత సువర్ణపాక కిరణ్ బచ్చల భాస్కర్ మొదలగువారు పాల్గొన్నారు.

చలోఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారికి ఘన సన్మానం



సికె.న్యూస్. ప్రతినిధి.. అదిలాబాద్:కార్యకర్తల బాగోగులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఢిల్లీ పర్యటన విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిన డీసీసీ అధ్యక్షులు -- కాంగ్రెస్ నాయకుల ప్రశంసలు

ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఛలో ఢిల్లీ -- ఓట్ బచావో, దేశ్ బచావో కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా నుంచి రెండు ప్రత్యేక బస్సుల ద్వారా జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి తరలివెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ పర్యటనను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారిని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఆదిలాబాద్ నుంచి ఢిల్లీ వరకు సాగిన బస్సు ప్రయాణంలో కార్యకర్తల సౌకర్యాలు, భోజన వసతి, ప్రయాణ ఏర్పాట్లు, వారి యోగక్షేమాలను ప్రతి నిమిషం పర్యవేక్షిస్తూ, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డీసీసీ అధ్యక్షులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని నాయకులు ప్రశంసించారు.పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపును గౌరవిస్తూ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసి ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొనేలా కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. నాయకత్వం అంటే కేవలం పదవిలో ఉండటం మాత్రమే కాదని, కార్యకర్తలకు కష్టసుఖాల్లో అండగా నిలబడి వారి బాగోగులను చూసుకోవడమే నిజమైన నాయకత్వమని ఈ సందర్భంగా అన్నారు.ఈ సందర్భంగా గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దౌలత్ రావు గారు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు మునిగల నర్సింగ్ గారు, అంకత్ రవి గారు, లక్ష్మణ్ గౌడ్ గారు, చంద్రశేఖర్ గారు తదితర కాంగ్రెస్ నాయకులు డా. నరేష్ జాదవ్ గారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఢిల్లీ పర్యటనను విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు డీసీసీ అధ్యక్షులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ శ్రేణులంతా ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.నవంబర్ 9న ఆదిలాబాద్‌కు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాక -- ఐటీ టవర్ ప్రారంభోత్సవం

కేటీఆర్ సొంత చెల్లి చేసిన విమర్శలకు సమాధానం చెప్పలేక కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలా? -- డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారు

ఈనెల 9వ తేదీన ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి గౌరవ శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు విచ్చేయనున్నారని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఐటీ టవర్‌నుప్రారంభించనున్నట్లు వెల్లడించారు.ఈరోజు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డా. నరేష్ జాదవ్ గారు మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లాను ఐటీ రంగంలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని అన్నారు. ఐటీ టవర్ ప్రారంభంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, ఐటీ రంగంలో ఉద్యోగ అవకాశాలకు కొత్త మార్గాలు ఏర్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో అభివృద్ధికి నోచుకోని ఆదిలాబాద్ జిల్లాకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి ఫలాలను అందిస్తోందని పేర్కొన్నారు.

అలాగే దీపావళి పండుగ సందర్భంగా నూతనంగా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకున్న పేద కుటుంబాలన్నీ తమ ఇళ్లలో సంతోషంగా ఇందిరమ్మ సంబరాలు జరుపుకోవాలని డా. నరేష్ జాదవ్ గారు ఆకాంక్షించారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

ఇటీవల ఆదిలాబాద్ జిల్లాకు వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు ముందుగా తన సొంత సోదరి ఇంద్రవెల్లిలో చేసిన విమర్శలకు సమాధానం చెప్పాలని డా. నరేష్ జాదవ్ గారు డిమాండ్ చేశారు.చనాకా--కోరాట బ్యారేజ్ నిర్మాణాన్ని రూ. 350 కోట్ల అంచనాతో ప్రారంభించి, చివరకు రూ. 1,800 కోట్లకు పెంచిన వ్యవహారంలో అవినీతి జరిగిందని, జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేదని ఆయన ఆరోపించారు. ఈ అంశాలపై కేటీఆర్ సోదరి చేసిన విమర్శలకు సమాధానం చెప్పకుండా, ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు.కేటీఆర్ గారూ ముందు మీ ఇంట్లో తలెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పండి. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించండి. మీ పాలనలో జరిగిన తప్పిదాలకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బాధ్యులను చేయాలని చూస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగా కమీషన్ల కోసమే ప్రాజెక్టుల అంచనాలు పెంచి దోచుకు తిన్నారని ఆయన అన్నారు. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రైతులకు సాగునీరు అందించలేకపోయారని విమర్శించారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం నుంచి బ్యారేజీల నాణ్యత వరకు అనేక అంశాలపై ప్రశ్నలు తలెత్తినప్పుడు వాటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత గత పాలకులపై ఉందని అన్నారు. ప్రజాధనాన్ని ఖర్చు చేసిన ప్రాజెక్టుల విషయంలో బాధ్యత వహించకుండా, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు.

ఎల్‌నినో ప్రభావాన్ని కూడా రాజకీయాలకు వాడుకోవడం సిగ్గుచేటు

దేశవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతుంటే, తెలంగాణ రాష్ట్రంలోనే కరువు ఏర్పడినట్లు కేటీఆర్ మాట్లాడటం బాధ్యతారాహిత్యమని డా. నరేష్ జాదవ్ గారు విమర్శించారు. ప్రకృతి వైపరీత్యాలను కూడా రాజకీయ విమర్శలకు ఉపయోగించుకోవడం సరికాదని హితవు పలికారు.రైతుల కష్టాలు తెలిసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, రైతులకు అండగా నిలవడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో కరువు ప్రభావం ఉన్న మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆర్థికంగా ఆదుకోవడానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన అన్నారు.ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణలో ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తోందని డా. నరేష్ జాదవ్ గారు తెలిపారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ

సౌకర్యం.రూ.500కే గ్యాస్ సిలిండర్.

అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్.రైతులకు రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ.అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు.అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ.

ఇలా రాష్ట్రంలోని ప్రతి అర్హమైన కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతోందని ఆయన వివరించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొత్త రేషన్ కార్డుల కోసం పేదలు కార్యాలయాల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు అందించిందని గుర్తు చేశారు. త్వరలోనే అర్హులైన ఒంటరి మహిళలు, దివ్యాంగులకు నూతన పింఛన్లు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

అధికారం కోల్పోయిన అసహనంతోనే కేటీఆర్ విమర్శలు

పదేళ్లు అధికారంలో ఉండి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేకపోయిన బీఆర్ఎస్ నాయకులు, నేడు అధికారం కోల్పోయిన అసహనంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని డా. నరేష్ జాదవ్ గారు ఎద్దేవా చేశారు.

ప్రజలు మార్పు కోరుకుని కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని అప్పగించారని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు.

కేటీఆర్ గారు విమర్శలు చేయడం మానుకుని, గత పదేళ్లలో మీ ప్రభుత్వం చేసిన అప్పులు, ప్రాజెక్టుల ఖర్చులు, రైతులకు అందని సాగునీరు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలపై ప్రజలకు సమాధానం చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే దాన్ని చూసి ఓర్వలేక విమర్శలు చేయడం వల్ల ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందలేరు.

ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ఐటీ టవర్ ఒక కొత్త మైలురాయిగా నిలుస్తుందని, రానున్న రోజుల్లో జిల్లాలో మరిన్ని పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని డా. నరేష్ జాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గండ్రత్ సుజాత , మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి , మాజీ డిసిసి సాజిద్ ఖాన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజర్ పాషా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్ గారు, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ మంగేష్ కుమార్ , ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్ , ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్ , జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బండి దేవదాస్ చారి , అత్తర్ అలీ మల్యాల కరుణాకర్ గారు, జిల్లా కాంగ్రెస్ ఆఫీస్ ఇంచార్జ్ గౌలి సంజీవ్ కుమార్ , జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజేషన్ ఇన్చార్జ్ బెజ్జంకి అనిల్ కుమార్ , జవహర్ బాల్ మంచ్ జిల్లా చైర్మన్ గుడిపల్లి నగేష్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి , శివాజీ కాంప్లె అప్సర్ ఖాన్ జాదవ్ రాధేశం , రసూల్ ఖాన్ గ జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామీణ కుటుంబాలకు అదనపు ఆదాయం కల్పించడమే లక్ష్యం.

కాంగ్రెస్ పార్టీ జోనల్ ఇంచార్జ్ కంచం కోటేశ్వరరావు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి మధిర నియోజకవర్గంలో పాడి పరిశ్రమను అభివృద్ధి చేసి గ్రామీణ కుటుంబాలకు అదనపు ఆదాయం కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో ఇంద్రమ్మ డెయిరీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఒక్కొక్కరికి రెండు పాడి గేదెల చొప్పున అందజేస్తున్నారు.

ఇందులో భాగంగా మత్కేపల్లి గ్రామానికి చెందిన మరకల రాములు, దర్శ భద్రమ్మలకు తాజాగా రెండేసి పాడి గేదెలను అందజేశారు. గత నెలలో మరో ముగ్గురు లబ్ధిదారులకు కూడా రెండేసి పాడి గేదెలను పంపిణీ చేసినట్లు తెలిపారు.

భవిష్యత్తులో అర్హులైన మరింత మంది లబ్ధిదారులను ఎంపిక చేసి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ గ్రామీణ కుటుంబాలకు పాడి పరిశ్రమ ద్వారా ఉపాధి, అదనపు ఆదాయం కల్పించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జోనల్ ఇంచార్జ్ కంచం కోటేశ్వరరావు తెలిపారు.

పాడి గేదెలను అందుకున్న లబ్ధిదారులు తమకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు 8 ఎకరాల ప్రభుత్వ భూమి అప్పగింత

కలెక్టర్ ఆదేశాలతో భూమిని స్వాధీనం చేసిన రెవెన్యూ అధికారులు



సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహా నవంబర్ 06 2026: ఏన్కూరు మండలం శ్రీరామగిరి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న లచ్చగూడెం గ్రామంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు 8 ఎకరాల ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు అప్పగించారు. గ్రామంలోని శ్మశానవాటిక సమీపంలో గుట్టపై ఉన్న సర్వే నంబర్ 215లోని ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గిడ్డంగుల సంస్థకు కేటాయించారు.

ఈ మేరకు రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో భూమి అప్పగింత ప్రక్రియను చేపట్టి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ప్రతినిధి తెగుళ్ల రాజేష్‌కు 8 ఎకరాల భూమిని అధికారికంగా స్వాధీనం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత రెవెన్యూ అధికారులు ఈ చర్యలు చేపట్టారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు భూమి కేటాయించడంతో భవిష్యత్తులో ఈ ప్రాంతంలో గిడ్డంగుల నిర్మాణానికి మార్గం సుగమమైంది. గిడ్డంగుల నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే వ్యవసాయ ఉత్పత్తుల నిల్వకు అవసరమైన సదుపాయాలు కల్పించే అవకాశం ఉంటుంది. దీనివల్ల ఏన్కూరు మండలంతో పాటు పరిసర ప్రాంతాల రైతులకు కూడా ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది. అయితే గిడ్డంగి నిర్మాణ పనుల ప్రారంభం, ఇతర వివరాలు తెలియాల్సి ఉంది.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ఐ శ్రీనివాసరావు, జీపీఓ సీతారత్నం, జీపీఓ శ్రీనివాసరావు, సర్పంచ్ జర సాంబయ్య, ఉపసర్పంచ్ బొల్లెపోగు నరసింహారావుతో పాటు పరిసర ప్రాంత రైతులు పాల్గొన్నారు.

పరిషత్ ఎన్నికల ఓట్ల లెక్కింపు పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించాలి.

- **ఉదయం 7 గంటలకే అభ్యర్థుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లు తెరవాలి.**
- **8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కావాలి.**
- **ఠీ-కౌంటింగ్‌కు అవకాశం లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలి.**
- **అధికారులకు టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశాలు.**

విశాఖపట్నం, సీకే న్యూస్ విశాఖపట్నం జిల్లాలో పరిషత్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. గురువారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కౌంటింగ్ ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉదయం 7 గంటలకే అభ్యర్థులు, వారి ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లను తెరిచి, ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించాలని స్పష్టం చేశారు. కౌంటింగ్ హాళ్లలో ప్రశాంత వాతావరణం ఉండేలా చూడాలని, అనధికార వ్యక్తులను అనుమతించకూడదని సూచించారు. ఎవరైనా గొడవలు, అలజడులు సృష్టించేందుకు ప్రయత్నిస్తే తొలుత సముదాయించి నచ్చజెప్పాలని, అప్పటికీ వినకపోతే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. థర్డ్ ర్యాండమైజేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి టేబుల్‌కు ఇన్‌చార్జిని నియమించాలన్నారు. ఆర్వోలు కౌంటింగ్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, వ్యాలిడ్, ఇన్వాలిడ్ ఓట్ల విషయంలో అభ్యర్థులు, ఏజెంట్లకు స్పష్టత ఇవ్వాలని సూచించారు. ప్రాథమిక లెక్కింపు పూర్తయిన వెంటనే వివరణాత్మక లెక్కింపు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థి వారీగా లెక్కింపు పూర్తయిన వెంటనే సంబంధిత అధికారి సంతకంతో ఫలితాలను వెల్లడించాలని, రీ-కౌంటింగ్‌కు దారితీసే పరిస్థితులు తలెత్తకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. ఫలితాల సమాచారాన్ని మీడియాకు ఎప్పటికప్పుడు అందించాలని, పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి సమస్యాత్మక పరిస్థితులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అధికారులు, సిబ్బంది బృంద స్ఫూర్తితో పనిచేసి ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఆర్డీవోలు దిలీప్ చక్రవర్తి, సంగీత్ మాధుర్, ఆయా మండలాల రిటర్నింగ్ అధికారులు, లైన్ ఇన్‌చార్జి అధికారులు పాల్గొన్నారు.

కేశఖండన మహోత్సవానికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం మేళ్లచెరువు గ్రామంలో బి.అనిల్ కుమార్ కుమారుడు రాజు (బిట్టు) కేశఖండన మహోత్సవానికి బాసు హనుమంతు నాయుడు హాజరై,చిన్నారిని ఆశీర్వదించారు.....ఈ కార్యక్రమంలో తిమ్మప్ప గౌడ్,మద్దిలేటి, మాలిక్,హరిబాబు,పరమేష్, బత్తలయ్య,అరవింద్,రాము,ప్రహ్లాద్,రవి నాయక్, బజారి,అశోక్,రాముడు, తిమ్మప్ప, నరసింహులు, వెంకటేష్, ప్రవీణ్,మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు....

తిరుమల శ్రీవారి సన్నిధిలో వైభవంగా గోవింద మాలధారణ



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య కృపాకటాక్షాలకై బి.యస్.కేశవ్ గురు స్వామి ఆధ్వర్యంలో గోవింద స్వాముల బృందం అత్యంత భక్తిశ్రద్ధలతో గోవింద మాల ధారణను స్వీకరించారు. ?ఈ సందర్భంగా ఈ ఏడాదితో కేశవ్ గురు స్వామి 15వ సారి గోవింద మాల ధారణ చేయడం విశేషం. గత పద్నాలుగు ఏళ్లుగా క్రమం తప్పకుండా ఈ దీక్షను ఆచరిస్తూ, భక్తి మార్గంలో ఆదర్శంగా నిలుస్తున్న ఆయన... ఈసారికూడా బృందంతో కలిసి మాలధారణ చేసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది.

నూతన గృహప్రవేశానికి హాజరైన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా చంద్రబండ మండలం వడేపల్లి గ్రామంలో సుగురప్ప నూతన గృహప్రవేశానికి హాజరై, వారు ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని, శుభాకాంక్షలు తెలిపారు..అనంతరం,బాసు హనుమంతు నాయుడు ని ఇంటి యజమాని శాలువతో ఘనంగా సత్కరించారు.....
ఈ కార్యక్రమంలో మద్దిలేటి, తిమ్మప్ప గౌడ్,వెంకటేష్ యాదవ్,మాలిక్, బత్తలయ్య,అరవిందు, ప్రహ్లాద్,తిమ్మప్ప, రాముడు, నరసింహులు, గోవిందు, వీరేష్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

దెందుకూరులో అన్నదమ్ముల మధ్య వివాదంగా మారిన ఇంటి ముందు రహదారి



మధిర నవంబర్ 06(సికె న్యూస్)మధిర మండలం దెందుకూరు గ్రామంలో ఇద్దరు అన్నదమ్ముల కడారపు కృష్ణ తండ్రి వెంకటేశ్వర్లు, కడారపు ప్రసాదు తండ్రి వెంకటేశ్వర్లు, ఇద్దరు అన్నదమ్ములు కడారపు కృష్ణ వెళ్లే దారిలో, కడారపు ప్రసాద్ ఇంటి ముందు, ఉన్న రహదారి వివాదాస్పదంగా మారింది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ముల ఇళ్ల మధ్య నుండి వెళ్తున్న ఈ రహదారి వ విషయంలో ఇరువురి మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తాయి.12 అడుగులఉన్న రహదారిని కటారపు ప్రసాద్ ఇంటి ముందు ఉన్న గోడను ముందుకు జరపడంతో తలెత్తిన వివాదం, కడారపు కృష్ణ వెళ్లే దారిలో వ్యవసాయ ట్రాక్టర్లు, ఆటోలు వెళ్ళటానికి ఇరుకుగా ఉండటంలోగోడను తొలగించారు. కడారపు కృష్ణ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేయగా. కోర్టుకు వెళ్లడం జరిగింది. మళ్లీ కటారపు ప్రసాద్ సిమెంట్ బిల్లులు పేర్చటంలో ఇరుకుగా ఉన్నందువల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు కటారపు కృష్ణ ఇబ్బంది పడటంతో .ఎంత వరకు వాడాలి అనే విషయంలో ఇరు కుటుంబాల మధ్య గొడవ జరుగుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో ఆ రహదారిలో రాకపోకలకు ఇబ్బందులుఏర్పడుతున్నాయని,ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
కుటుంబ పెద్దలు, గ్రామ పెద్దలు చొరవ తీసుకుని ఇరువురికి నచ్చజెప్పి, రహదారి వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. రెవెన్యూ, పంచాయతీ అధికారులు స్పందించి, రహదారిని సర్వే చేసి, శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.అన్నదమ్ముల మధ్య చిన్న వివాదం పెద్దది కాకుండా, అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ఇరువురికీ న్యాయం చేయాలని నా న్యూస్ ఛానల్ ద్వారా గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తున్న ప్రభుత్వం ...



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు పథకాల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే ....

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ....

గుడిసెలు లేని తెలంగాణ గా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాల లక్ష్యం..

ఈరోజు గద్వాల జిల్లా కేంద్రములో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల నియోజకవర్గం లో అన్ని మండలాలు ఉ టౌన్ సంబంధించిన ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన వారికి గుడిసెలు ఉన్నవారికి లబ్ధిదారులు అర్హులైన వారికి ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , హాజరయ్యారు.....

ఎమ్మెల్యే చేతుల మీదుగా గుడిసెలు ఉన్నవారికి 85 మందికి లబ్ధిదారులు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను అందించడం జరిగింది.

ఎమ్మెల్యే మాట్లాడుతూ....

గతంలో ఈ ప్రాంతంలోని ప్రజలు వలసలుగా వెళ్లేవారు కానీ నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి మీ ప్రాంతంలోని ప్రజల అభివృద్ధి కొరకు కృషి చేయడం జరిగింది ఈ ప్రభుత్వాలు వచ్చిన ప్రభుత్వం తో వప్పించి ప్రభుత్వం నుండి నిధులను తీసుకొచ్చి ఈ ప్రాంత అభివృద్ధి కొరకు సాయి శక్తుల చేయడం జరిగినది తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లో భాగంగా ఇప్పటికే రెండు గ్యారెంటీ లను పూర్తి చేయడం జరిగింది. మహిళా ఫ్రీ, 500 రూపాయల సబ్సిడీ గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతులకు రైతు రుణమాఫీ, రైతు బంధు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, అందించడం జరుగుతుంది.

ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు సొంత ఇంటి లేక కూలి గుడిసెలో నివసిస్తున్న వారికి ప్రభుత్వము దూర దృష్టితో ఆలోచించి ఐదు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఇందిరమ్మ ఇల్లు ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లును కట్టించి ప్రతి ఒక్క పేద ప్రజల సొంతింటి కలను ఇందిరమ్మ ఇల్లు తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఎక్కువ అప్పుల భారం పడకుండా ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని తెలిపారు.

గద్వాల నియోజకవర్గ లో మొదటి విడతగా 3500 ఇండ్లు మంజూరు కావడం జరిగింది. అందులో 2000 పైకి ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం కావడం జరిగింది. రెండు విడత 2000 లో ఇందులో గుడిసెలు ఉన్నవారికి 500 ఇండ్లను కేటాయించడంతో మొదటి విడత 85 మందికి ఇల్లు లేని పేద ప్రజలకు ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఇంటి నిర్మాణంలో చేసుకోవాలి ఎవరికీ మధ్యవర్తి లేకుండా ప్రభుత్వము నుంచి వచ్చే డబ్బులను వారి ఖాతాలోని జమ కావడం జరుగుతుంది. సొంతింటి కల నెరవేర్చు కోడానికి ఇందిరమ్మ ఇళ్లు పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవడానికి ప్రభుత్వము కృషి చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా సాయ శక్తుల కృషి చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో గుడిసెలు లేకుండా ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం ప్రతి ఒక్కరు మంజూరైన వారు ఇంటి నిర్మాణాలు పనులను ప్రారంభించాలని కోరారు. అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా నా వంతు కృషి చేయడం జరుగుతుంది తెలిపారు. ఎవరు కూడా ఆందోళన పడాల్సిన అవసరం లేదు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహాలు యాదవ్, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, , ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి , రమేష్ నాయుడు, విక్రమ్ సింహారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మెన్ తిమ్మారెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజశేఖర్ మాజీ ఎంపీపీలు, విజయ్, రాజారెడ్డి కౌన్సిలర్స్, సర్పంచులు, మాజీ కౌన్సిలర్, మాజీ సర్పంచులు, సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామ పంచాయతీగా "మునగాల (కృష్ణాపురం)" ఎంపిక..

పీఎం ఏ జె ఏ వై ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ద ఆదర్శ గ్రామపంచాయతీగా కృష్ణాపురం సెలెక్ట్

కృష్ణాపురం గ్రామ సర్పంచ్ భూక్య నాగేశ్వరరావు నువ్వు అభినందించిన గ్రామస్తులు....



మధిర నవంబర్ 06(సికె న్యూస్)కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా గ్రామాల్లోని జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పారిశుధ్య కార్యక్రమాలు ఇతర వాటిలి పరిగణలోకి తీసుకొని గ్రామపంచాయతీలను పీఎం ఏ జె ఏ వై ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ద ఆదర్శ గ్రామపంచాయతీలను ఎంపిక చేయటం జరిగింది దానిలో భాగంగా మధిర మండలం నుండి కృష్ణాపురం గ్రామం ఆదర్శ గ్రామంగా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం మా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేయటం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ గ్రామంలోని కులమత రాజకీయాలకు అతీతంగా ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని భవిష్యత్తులో కూడా అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేపట్టి ఆదర్శ గ్రామంగా ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా ఆదర్శ గ్రామంగా ఎంపిక కావడం పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య నాగేశ్వరరావు ఉపసర్పంచ్ కొత్తపల్లి నరసింహారావు ఎ దీ + రాము పంచాయతీ సిబ్బంది విజయకుమార్ ముత్తయ్య ప్రసాదరావు నరేష్ నరసింహారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో అధ్వానంగా మధిర రైల్వే స్టేషన్ రహదారులు

గుంతలమయంగా మారిన రోడ్లు..
ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు
ఫిర్యాదులు చేసినా స్పందించని మున్సిపల్, ఆర్అండ్బీ అధికారులు



మధిర నవంబర్ 06(సికె న్యూస్)మధిర పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయం నుంచి రైల్వే స్టేషన్ రెండో ప్లాట్ఫామ్కు వెళ్లే రహదారి అధ్వానంగా మారినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని సీపీఎం సీనియర్ నాయకులు సాంబశివరావు విమర్శించారు. నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే ఈ రహదారి పెద్దపెద్ద గుంతలతో ప్రయాణికులకు ప్రమాదకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.
అలాగే రెండో ప్లాట్ఫామ్ వైపు బ్రిడ్జి కింద నుంచి వెళ్లే రహదారితో పాటు, బ్రిడ్జిపై నుంచి మెయిన్ సెంటర్కు వచ్చే రోడ్డు సైతం ప్రయాణానికి నరకప్రాయంగా మారాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షం వచ్చినా, రాకపోయినా గుంతల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.
ఈ సమస్యపై మున్సిపల్ కమిషనర్, స్థానిక వార్డు కౌన్సిలర్కు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని సాంబశివరావు విమర్శించారు. రహదారి ఆర్అండ్బీ పరిధిలోకి వస్తుందని, మున్సిపాలిటీ, ఆర్అండ్బీ అధికారులు సమన్వయంతో పనులు చేపడతామని చెప్పి నెలలు గడుస్తున్నా మరమ్మతులు ప్రారంభించకపోవడం అధికారుల పనితీరుకు అద్దం పడుతోందన్నారు.
ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి, సమన్వయంతో స్పందించి రహదారులకు తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని సాంబశివరావు డిమాండ్ చేశారు.

చిన్న మండవ జిల్లాపరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేసిన సర్పంచ్ రామచంద్ర రావు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం చిన్నమండ వ గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందజేసిన యూనిఫామ్ గ్రామం సర్పంచ్ పర్స రామచంద్ర రావు మరియు ఉపసర్పంచ్ తంగిరాల మాధవి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం మరియు స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

దీపావళి పండుగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలి

జిల్లా, మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ ఓబీసీ జిల్లా కార్యదర్శి మంద నరసింహ ముదిరాజ్.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ ఆరు. యాదాద్రి భువనగిరి జిల్లా సంగం: దీపావళి పండుగ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా, మండల ప్రజలకు, సంగం గ్రామ ప్రజలకు బీజేపీ ఓబీసీ జిల్లా కార్యదర్శి మంద నరసింహ ముదిరాజ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్నానని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కార్యకర్తలతో కలిసి పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ప్రజాసేవే తన ప్రధాన లక్ష్యమని, గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐక్యతతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దీపావళి ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని ఆయన ఆకాంక్షించారు.

విద్యుత్ షాక్ తో మహిళ మృతి,

వాషింగ్ మెషిన్ తో ప్రమాదం,



సీ కే న్యూస్ చేగుంట: చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముప్పిడి సత్యమ్మ వయస్సు (67) భర్త నారాయణ,ముదిరాజు వృత్తి వ్యవసాయం శుక్రవారం ఉదయం 9:30 గంటల సమయంలో తన ఇంట్లో వాషింగ్ మిషన్ ఆన్ చేసుటకు స్విచ్ బోర్డులో ప్లగ్ పెట్టే క్రమంలో ప్రమాదవశాత్తు కుడిచేతి వేళ్ళకు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించింది, ఇట్టి విషయంలో మృతురాలి కోడలు అయినా ముప్పిడి రజిత ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు,

దీపావళి వెలుగులు ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతులు నింపాలి

జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి నవంబరు ఆరు.యాదాద్రి భువనగిరి జిల్లా: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు, మండల ప్రజలకు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగ నిలుస్తుందని అన్నారు. ప్రతి ఇంటా ఆనందం, ఐశ్వర్యం, శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఐక్యతతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో సోదరభావం, పరస్పర సహకారం పెంపొందించాలని సూచించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ దీపావళి పండుగ జిల్లా ప్రజలందరికీ నూతన ఆశలు, విజయాలు తీసుకురావాలని కోరుకుంటూ మరోసారి అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు

- **పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు -- వలిగొండ పోలీసులు.**



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబరు 6. యాదాద్రి భువనగిరి జిల్లా.వలిగొండ: మండల పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వలిగొండ పోలీసులు హెచ్చరించారు. పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాలు, పాడుబడిన వెంచర్లు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఈ క్రమంలో గురువారం వలిగొండ పట్టణ శివారులోని ఓ పాడుబడిన వెంచర్‌లో బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల ప్రజలకు, ముఖ్యంగా మహిళలు, విద్యార్థులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడేవారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా పోలీసులకు సహకరించాలని కోరారు.

2లక్షల 50 వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను అందజేసిన గద్వాల ఎమ్మెల్యే



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గట్టు మండలం పరిధిలో చమన్ ఖాన్ దొడ్డి గ్రామానికి చెందిన సంగతి ఎల్లయ్య గా/శీ మోషయ్య కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2లక్షల 50వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను లిగద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, మాజీ ఎంపీపీ విజయ్, కౌన్సిలర్ లతా వంట భాస్కర్, సర్పంచ్ నాగేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాందాస్ నాయక్ కుమార్తె నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులు



సీకే న్యూస్ ప్రతినిధి ఇల్లందు. వైరా నియోజకవర్గం శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కుమార్తె నిశ్చితార్థ వేడుక హైదరాబాద్ జూబ్లీహిల్స్ జూబ్లీ కన్వెన్షన్ హాలు నందు నిర్వహించగా కుటుంబ సమేతంగా పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించిన ఇల్లందు నియోజకవర్గం శాసనసభ్యులు కోరం కనకయ్య ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు నాయకులు వడియాల చిట్టిబాబు తిరుమల ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

టపాసుల వెలుగుల వెనుక కాలుష్య చీకట్లు

- **పిల్లల ఊపిరికి ఎవరు బాధ్యులు**
- **పండుగ పేరుతో మన ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టుకుంటున్నామా**
- **బి. తులసి కుమార్ న్యాయవాది**



సి కెన్ యూస్ కొల్లాపూర్ ప్రతినిధి దీపావళి అంటే వెలుగుల పండుగ. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. కానీ ఇటీవలి కాలంలో పండుగ సంబరాలు టపాసుల మోత, పొగ, వాయు కాలుష్యంతో ముడి పడిపోతున్నాయి. కొన్ని గంటల ఆనందం కోసం వెలువడే పొగ మరికొన్ని గంటలు, కొన్నిసార్లు రోజుల పాటు గాలిలోనే ఉండి ప్రజల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తోంది. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, ఆస్తమా, గుండె, ఊపిరితిత్తుల సమస్యలున్నవారు, ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టపాసులు కాలినప్పుడు గాలిలో పీఎం 2.5, పీఎం 10 వంటి అతి సూక్ష్మ ధూళి కణాలతో పాటు వివిధ వాయువులు, రసాయన పదార్థాలు విడుదలవుతాయి. పీఎం 2.5 కణాలు ఎంత చిన్నవంటే అవి మన శ్వాసతో ఊపిరితిత్తుల లోతు వరకు చేరగలవు.

టపాసుల పొగను సాధారణ పొగగా తీసుకోవడం ప్రమాదకరం.

కళ్ల మంట, దగ్గు, గొంతు ఇబ్బంది, శ్వాస తీసుకోవడంలో సమస్యలు వెంటనే కనిపించవచ్చు. కాలుష్యం ఒక్క పండుగతోనే ఆగిపోదు దేశంలో వాయు కాలుష్యం ఇప్పటికే తీవ్రమైన ప్రజారోగ్య సమస్యగా మారింది. స్టేట్ ఆఫ్ గ్లోబల్ ఎయిర్ నివేదిక ప్రకారం, 2021లో భారతదేశంలో అన్ని రకాల వాయు కాలుష్య కారణాలతో సుమారు 21 లక్షల మరణాలు సంభవించినట్లు అంచనా. ఐదేళ్లలోపు చిన్నారుల్లోనూ లక్షలాది మరణాలకు వాయు కాలుష్యం కారణమైనట్లు నివేదిక వెల్లడించింది. ఈ మరణాలన్నీ టపాసుల వల్లే సంభవించాయని చెప్పడం సరికాదు. వాహనాల పొగ, పరిశ్రమల ఉద్గారాలు, నిర్మాణ ధూళి, చెత్త దహనం, ఇతర కాలుష్య కారకాలతో పాటు పండుగ సమయంలో టపాసుల వల్ల ఏర్పడే అదనపు కాలుష్యం సమస్యను మరింత పెంచుతుంది. ఒక్కసారి ఆలోచించండి మన పిల్లలకు మంచి విద్య, మంచి ఆహారం, మంచి భవిష్యత్తు అందించాలని కోరుకుంటున్నాం. కానీ పిల్లలు పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండేలా చూసే బాధ్యతను మాత్రం మర్చిపోతున్నామా ఈ రోజు మనం నిర్లక్ష్యం చేస్తే రాబోయే తరాలు దాని మూల్యం చెల్లించుకోవాల్సి రావచ్చు.

మార్పు ఎక్కడ మొదలవ్వాలి

విద్యాసంస్థల నుంచే ఒక పాఠశాల లేదా కళాశాలలో వందల మంది విద్యార్థులు ఉంటారు. ఒక ప్రిన్సిపాల్ లేదా ప్రధానోపాధ్యాయుడు చొరవ తీసుకుంటే ఆ వందల మంది విద్యార్థుల ద్వారా వేలాది కుటుంబాలకు అవగాహన చేరుతుంది. ఉదాహరణకు, ఒక కళాశాల ప్రిన్సిపాల్ తన విద్యార్థులకు టపాసుల వల్ల కలిగే ఆరోగ్య, పర్యావరణ నష్టాలను వివరించి, ఈసారి కాలుష్యాన్ని తగ్గించే పండుగ జరుపుకోవాలని పిలుపునిస్తే, ఆ సందేశం ప్రతి విద్యార్థి ఇంటికి చేరుతుంది. విద్యార్థులు తమ తల్లిదండ్రులు, స్నేహితులు, కాలనీ వాసులతో మాట్లాడితే మార్పు మరింత వేగంగా విస్తరిస్తుంది. పాఠశాలల్లో వ్యాసరచన, వక్తృత్వం, పోస్టర్ పోటీలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించవచ్చు. కళాశాలల్లో విద్యార్థి బృందాల ద్వారా కాలనీ స్థాయి అవగాహన కార్యక్రమాలు చేపట్టవచ్చు.

ఎవరు చొరవ తీసుకుంటే మార్పు వేగంగా వస్తుంది.

పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల కు అవగాహన కల్పించి, తల్లిదండ్రుల సమావేశాల్లో కాలుష్య నియంత్రణ అంశాన్ని చర్చించాలి. ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులతో కాలుష్య వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించి, పండుగకు ముందు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. కాలనీ సంక్షేమ సంఘాలు టపాసుల వినియోగాన్ని తగ్గించేందుకు కాలనీలో సామూహిక నిర్ణయం తీసుకోవాలి. శబ్దం, పొగతో ఇబ్బంది పడే పిల్లలు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి. తల్లిదండ్రులు పిల్లలకు టపాసులు కొనివ్వడమే ఆనందం కాదని, వారి ఆరోగ్యాన్ని కాపాడటమే నిజమైన బాధ్యతని అర్థం చేయించాలి. స్థానిక ప్రజాప్రతినిధులు వార్డు సభ్యులు, కార్పొరేటర్లు, సర్పంచులు, కాలనీ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలను భాగస్వాములను చేయాలి. పోలీసులు, మున్సిపల్ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి ప్రభుత్వం, న్యాయస్థానాలు జారీ చేసిన స్థానిక ఆదేశాలు, నిబంధనలను అమలు చేయాలి. నిషేధిత టపాసుల విక్రయం, వినియోగంపై తగిన చర్యలు తీసుకోవాలి. వైద్యులు, ఆసుపత్రులు శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికి ముందస్తు జాగ్రత్తలు వివరించి ప్రజల్లో అవగాహన కల్పించాలి. మీడియా, స్వచ్ఛంద సంస్థలు భయపెట్టే ప్రచారం కాకుండా వాస్తవాలతో కూడిన సందేశాలను ప్రజలకు చేరవేయాలి.

మన కాలనీ నుంచే ఒక మంచి నిర్ణయం తీసుకుందాం!

ప్రతి కాలనీలో ఒక చిన్న సమావేశం ఏర్పాటు చేసి, ఈసారి టపాసుల వినియోగాన్ని తగ్గించాలని ప్రజలు స్వచ్ఛందంగా నిర్ణయించుకోవాలి. పండుగను దీపాలతో, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవచ్చు. టపాసులు కాల్చకపోవడం అంటే పండుగను జరుపుకోకపోవడం కాదు. ఇతరుల ఆరోగ్యాన్ని గౌరవిస్తూ పండుగ జరుపుకోవడమే నిజమైన సంస్కారం. ముఖ్యంగా ఆస్తమా బాధితులు, చిన్నపిల్లలు, వృద్ధులు నివసించే ప్రాంతాల్లో టపాసుల పొగ, శబ్దం వల్ల కలిగే ఇబ్బందులను గుర్తించాలి. ఎవరైనా కాలుష్యానికి సంబంధించిన నిబంధనలను ఉల్లంఘిస్తే సంబంధిత అధికారులకు తెలియజేయాలి. చెత్తను కాల్చకుండా, వాహనాల అనవసర వినియోగాన్ని తగ్గిస్తూ, మొక్కలను పెంచుతూ మన వంతు బాధ్యత నిర్వర్తించాలి. రాబోయే 20 ఏళ్లలో మన పిల్లలు స్వచ్ఛమైన గాలిని పీల్చాలా? లేక కాలుష్యంతో పోరాడాలా? అనేది ఈరోజు మనం తీసుకునే నిర్ణయాల పై ఆధారపడి ఉంటుంది. ప్రభుత్వం ఒక్కటే ఈ సమస్యను పరిష్కరించలేదు. ప్రతి పౌరుడు, ప్రతి కుటుంబం, ప్రతి విద్యాసంస్థ, ప్రతి కాలనీ తన బాధ్యతను గుర్తించాలి. పండుగ అంటే మన ఇంట్లో వెలుగులు నింపుకోవడం మాత్రమే కాదు పక్కింటివారి జీవితాల్లోనూ ఆరోగ్యం, ఆనందం ఉండేలా చూడటం. టపాసుల శబ్దం కొన్ని క్షణాలే వినిపిస్తుంది. కానీ కాలుష్యం ప్రభావం మాత్రం మన ఆరోగ్యంపై ఎక్కువకాలం ఉండవచ్చు. ఈ దీపావళికి ఒక ప్రతిజ్ఞ చేద్దాం టపాసుల కంటే దీపాలకు ప్రాధాన్యం ఇద్దాం. పొగ కంటే స్వచ్ఛమైన గాలిని ఎంచుకుందాం. మన ఆనందం కోసం మరొకరి ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టవద్దు. కాలుష్య రహిత పండుగ మన హక్కు మాత్రమే కాదు మన బాధ్యత కూడా అని ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది తులసి కుమార్ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సైలెన్సర్ తొలగించి బుల్లెట్‌పై హల్‌చల్.. ఇద్దరిపై కేసు నమోదు

- **అతివేగం, ప్రమాదకర డ్రైవింగ్‌తో ప్రజలకు ఇబ్బందులు -- మోటార్ సైకిల్ సీజ్ చేసిన వలిగొండ పోలీసులు.**



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ ఆరు. యాదాద్రి బోనగిరి జిల్లా వలిగొండ, నవంబర్ 5: పట్టణంలో సైలెన్సర్ తొలగించి అధిక శబ్దాలు చేస్తూ, అతివేగంగా మరియు నిర్లక్ష్యంగా మోటార్ సైకిల్ నడిపిన ఇద్దరు వ్యక్తులపై వలిగొండ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే, రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ మోటార్ సైకిల్‌కు సైలెన్సర్ తొలగించి అధిక శబ్దాలు చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించడమే కాకుండా, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగించే విధంగా వాహనాన్ని నడిపినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి, నేరానికి ఉపయోగించిన మోటార్ సైకిల్‌ను సీజ్ చేశారు. అనంతరం తదుపరి చర్యల నిమిత్తం సీజ్ చేసిన వాహనాన్ని గౌరవ న్యాయస్థానంలో డిపాజిట్ చేసినట్లు ఎస్ఐ వలిగొండ తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ప్రజా శాంతికి భంగం కలిగించేలా, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగించే విధంగా వాహనాలు నడిపితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



ముఖ్య అతిథిగా హాజరై చెక్కులు అందజేసిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

మాచర్ల: తెలంగాణ ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలిచేందుకు అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా లభిస్తోందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.గద్వాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాచర్ల గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తన చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాచర్ల గ్రామానికి చెందిన మొత్తం 11 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి.

1. తెలుగు పద్మావతి
2. కటకే శాంతమ్మ
3. తట్టు హేమావతి
4. పార్వతి
5. రాధమ్మ
6. వజగౌడ జైశ్రీ
7. కురువ సరోజ
8. కురువ జయమ్మ
9. కొరవంజి మల్లిక
10. బొగ్గుల మరియమ్మ
11. గజ్జి శకుంతల

ఈ కార్యక్రమంలో మాచర్ల గ్రామ సర్పంచ్ బి. వజ్రమ్మ తిమ్మప్ప, గ్రామ ఉపసర్పంచ్ పెద్దంటి సుదర్శన్, ఉపసర్పంచ్‌ల ఫోరం గట్టు మండల అధ్యక్షుడు, వార్డు సభ్యులు వడ్ల వీరేష్, మేకల రాజు, టీ. దుల్లన్న, గట్టు మండల మైనారిటీ అధ్యక్షుడు ఎం.డి. అలీ, రైతు సమన్వయ అధ్యక్షుడు సురేష్, సి. రాముడు, గుడిసె నరసింహులు, గద్వాల వీరేష్, డానియల్, ఇసాక్, స్వామి, అమరేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం ద్వారా వారి కుటుంబాల్లో సంతోషాన్ని నింపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

కొత్తగూడ మండల కేంద్రంలో ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించి చేపడుతున్న అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలపై ఆదివాసీ సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

ప్రధాన ఆరోపణలు మరియు డిమాండ్లు



సిఒకె న్యూస్ నవంబర్ 6 మహబూబాబాద్ జిల్లా (పతినిధి:దుర్గం మురళి ఉమ్మడి మండలాల్లో

ఏజెన్సీ చట్టాల ఉల్లంఘన:ది 1/70 చట్టం మరియు పేసా (జూవయి)ఇతర ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా గిరిజనేతరులు, ఇతరులు మండల కేంద్రంలో భారీ భవనాలు మరియు బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారని ఆదివాసీ సంఘాలు మండిపడుతున్నాయి.

రాజకీయ లబ్ధి – ఓటు బ్యాంక్ రాజకీయం:

కేవలం ఓట్లు, రాజకీయ లబ్ధి మరియు నాయకుల లాబీయింగ్ కోసమే ఈ అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గిరిజనేతరుల చక్రభ్రమణం:

ఈ నిర్మాణాల వెనుక గిరిజనేతరులు తెరవెనుక చక్రం తిప్పుతున్నారని, కొందరు ప్రజాప్రతినిధులు వారి వలలో చిక్కి మౌనం వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

ఆదివాసీల నష్టం:

చట్టాలు అమలు కాకపోవడం వల్ల ఆదివాసీలు తమ హక్కులను, రక్షణను కోల్పోతున్నారని, భవిష్యత్తులో గిరిజనేతరుల చేతిలో అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం బలిపశువులుగా ఆదివాసీలే మారుతున్నారని పేర్కొంటున్నారు.

ఆదివాసీ సంఘాల ప్రధాన డిమాండ్లు


అక్రమంగా నిర్మించిన మరియు నిర్మిస్తున్న బహుళ అంతస్తుల నిర్మాణాలన్నింటిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన ఆ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలి.

గ్రామ పంచాయతీ పాలకవర్గం పూర్తిగా ఏజెన్సీ చట్టాలకు కట్టుబడి ఉంటూ, గిరిజన ప్రాంతాల రక్షణకు బాధ్యత వహించాలి.అధికారులు ప్రేక్షక పాత్ర వహించకుండా, చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కార్యక్రమం లో ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు దనసరి రాజేష్ కుంజ నర్సింగ రావు పూనేం సందీప్ మల్లెల సారయ్య కల్తీ నరేష్ తదితరులు పాల్గొన్నారు

సర్పంచ్ ఉంటే ఇందిరమ్మ కమిటీలు ఎందుకు?

- ఎన్నికైన ప్రజాప్రతినిధులను పక్కనపెట్టి కమిటీల పెత్తనం.. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు!
- ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అక్రమాల ఆరోపణలు
- ఎన్నికైన సర్పంచ్‌కు అవమానం.. నిజమైన అర్హులకు అన్యాయం
- పేదల ఇళ్లు పార్టీ కార్యకర్తల పాలవుతున్నాయా?
- గ్రామాల్లో హద్దుమీరుతున్న కమిటీల ఆగడాలు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని : గ్రామస్థాయిలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన సర్పంచ్‌లు ఉన్నప్పటికీ, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో కమిటీల పెత్తనం కొనసాగుతుండటంపై గ్రామాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచ్‌లను పక్కనపెట్టి, ఇందిరమ్మ కమిటీలే కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్రభుత్వం పేదలకు సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తుండగా, క్షేత్రస్థాయిలో మాత్రం రాజకీయ జోక్యం పెరుగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిజమైన అర్హులను గుర్తించాల్సిన ప్రక్రియలో పారదర్శకత లోపిస్తోందని, కొందరు అర్హులైన పేదలకు అన్యాయం జరుగుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికైన సర్పంచ్‌లకు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా కమిటీలకు అధికారం కట్టబెట్టడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పేదల కోసం ఉద్దేశించిన ఇళ్ల పథకం రాజకీయ కార్యకర్తలకు ప్రయోజనం చేకూర్చే విధంగా మారుతోందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో రాజకీయాలకు తావులేకుండా, అర్హతే ప్రామాణికంగా తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధుల పాత్రను గౌరవిస్తూ, కమిటీల పనితీరుపై సమగ్ర విచారణ జరిపి, నిజమైన అర్హులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.సర్పంచ్ ఉంటే కమిటీలు ఎందుకు? పేదల ఇళ్ల విషయంలో రాజకీయ పెత్తనం ఎందుకు? అనే ప్రశ్నలు ప్రస్తుతం గ్రామాల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి.

దీపావళి వెలుగులు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలి

కంచనపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్క సుధాకర్ రెడ్డి.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 6.
యాదాద్రి భువనగిరి జిల్లా.వలిగొండ: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రజలకు, కంచనపల్లి గ్రామ ప్రజలకు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్క సుధాకర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. భగవంతుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో దీపావళి పండుగను జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో ముందుకు సాగాలని కోరారు. దీపాల వెలుగుల మాదిరిగా ప్రతి కుటుంబంలో ఆనందం, ఐకమత్యం వెల్లివిరియాలని అన్నారు. కులమతాలకు అతీతంగా సోదరభావంతో పండుగను జరుపుకోవాలని సూచించారు. పేదలకు సహాయం చేస్తూ, ఆప్యాయతలు పంచుకోవడమే పండుగకు నిజమైన అర్థమని తెలిపారు. గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని, గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని జక్క సుధాకర్ రెడ్డి ఆకాంక్షించారు.ం

భక్తి, ధర్మం, మానవత్వానికి ప్రతీక దీపావళి -- కందుల తానేష్ గౌడ్

30 ఏళ్లుగా బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి.. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ ఆరు.
యాదాద్రి భువనగిరి జిల్లా: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కందుల తానేష్ గౌడ్ జిల్లా, మండల, గ్రామ ప్రజలకు హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ చెడుపై మంచి, అంధకారంపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. భగవంతుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించి, దైవచింతనతో పండుగను జరుపుకోవాలని కోరారు. భక్తి అనేది కేవలం పూజలకే పరిమితం కాకుండా ప్రతి ఒక్కరినీ గౌరవించడం, పేదలకు సహాయం చేయడం, మానవత్వంతో జీవించడంలో ఉంటుందని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా బీజేపీ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తున్నారని తెలిపారు. పండుగలు కులమతాలకు అతీతంగా ప్రజల మధ్య ప్రేమానురాగాలు, ఐకమత్యాన్ని పెంపొందించాలని అన్నారు. ప్రతి ఇంటా దీపాల వెలుగులు నిండాలని, ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ దీపావళి జిల్లా ప్రజలందరికీ కొత్త ఆశలు, అభివృద్ధి, శాంతి, సౌభాగ్యాలను అందించాలని కందుల తానేష్ గౌడ్ ఆకాంక్షించారు.

చేగుంట పట్టణ కేంద్రంలో 3వ వార్డులో నూతన డ్రైనేజీ నిర్మాణం,

- 15, సంవత్సరాల కల సహకారం,
- సర్పంచ్ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపిన పంతులు,



సీ కే న్యూస్ చేగుంట:చేగుంట పట్టణ కేంద్రంలో సర్పంచ్ సంద్రగు స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో 3వ వార్డులో నూతన డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.
వర్షాకాలంలో డ్రైనేజీ నీరు రోడ్లపైకి వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకే ఈ నూతన డ్రైనేజీ నిర్మాణం చేపట్టినట్లు సర్పంచ్ స్రవంతి సతీష్ తెలిపారు.
ఈ నిర్మాణం పూర్తయితే వార్డు ప్రజలకు మురుగునీటి సమస్య తొలగిపోయి, పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని వార్డు సభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. పట్టణ అభివృద్ధిలో ఇది మరో ముందడుగు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్రవంతి సతీష్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, పాల్గొన్నారు,

ఆడబిడ్డ నవ్వితే, గద్వాల్ గడ్డ నవ్వినట్టు

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :గద్వాల్ గడ్డ నాయకుడు, ప్రియతమ శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి నాయకత్వంలో, వారి ఆశీస్సులతో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.
సేవే నాయకత్వం – నాయకత్వమే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి
ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వాసు , మాజీ ఎంపీటీసీ శ్రీ రాము పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
పేదరికం ఏ ఆడబిడ్డ పెళ్లికి అడ్డు రాకూడదు – అదే మన ఎమ్మెల్యే సంకల్పం కళ్యాణ లక్ష్మి కేవలం చెక్ కాదు, ఒక ఆడబిడ్డ కుటుంబానికి ఇచ్చే భరోసాలిఅని కొనియాడారు

ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా దండారి (గుస్సాడి) ఉత్సవాలు -- ఉత్సాహంగా పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్



సికె.న్యూస్. ప్రతినిధి. అదిలాబాద్:
ముఖ్య అతిథులుగా డీసీసీ డా. నరేష్ జాదవ్ , ఎస్పి అఖిల్ మహాజన్ ,ఆడ్ ఎస్పి రూత్విక్ సాయి కొట్టె ,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.
ఆదిలాబాద్ జిల్లా: గుడిహత్నూర్ మండలంలోని సోయంగూడా గ్రామంలో నిర్వహించిన ఆదివాసీల సాంప్రదాయ దండారి (గుస్సాడి) ఉత్సవాల్లో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు లిడా. నరేష్ జాదవ్ పాల్గొని సందడి చేశారు. ఆదివాసీ సంప్రదాయ నృత్యాల్లో స్వయంగా పాల్గొని గిరిజనులతో కలిసి నృత్యం చేస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపారు.
విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, కళలకు నిలయమైన ఆదిలాబాద్ జిల్లా గిరిజన పల్లెలు ఆదివాసీ సంస్కృతికి పుట్టినిల్లుగా నిలుస్తున్నాయి. తరతరాలుగా వారసత్వంగా వస్తున్న ఆచారాలు, కట్టుబాట్లు, సంప్రదాయ కళలను ఆదివాసీ గూడాలు నేటికీ ఎంతో వైభవంగా కాపాడుకుంటూ ముందుకు తీసుకెళ్తున్నాయి.
ఉత్తర తెలంగాణలోనే అతిపెద్ద ఆదివాసీ పండుగగా పేరుగాంచిన దండారి (గుస్సాడి) ఉత్సవాలు గిరిజనుల జీవన విధానానికి, ఐక్యతకు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి. డప్పుల మోతలు, సంప్రదాయ వేషధారణలు, ప్రత్యేక నృత్యాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.
ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ...
దండారి (గుస్సాడి) ఉత్సవాలు కేవలం పండుగ మాత్రమే కాదని, ఆదివాసీల తరతరాల సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. మన ఆదివాసీ కళలు, ఆచారాలు, సంప్రదాయాలు ఎంతో గొప్పవని, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.
ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంతో పాటు గిరిజన కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.
సోయంగూడా గ్రామంలో గిరిజన సోదరులతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, ఆదివాసీ సంప్రదాయాలకు ఎల్లప్పుడూ తన మద్దతు ఉంటుందని లిడా. నరేష్ జాదవ్ లి వెల్లడించారు.
జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్ గుడిహత్నూర్ మండల అధ్యక్షులు తొడసం దౌలత్ రావు , మాజీ మండల అధ్యక్షులు అంకత్ రవి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగ్ నాథ్ అప్ప , మండల ఉపధ్యక్షులు మొయితే మారుతీ , మండల స్పోక్స్ పర్సన్ ఆడే జైపాల్ , మాజీ బోరిగాం ఎంపీటీసీ ప్రవీణ్ రెడ్డి , బోథ్ మండల ఉపాధ్యక్షులు రఫీక్ బోథ్ -ూవీజ డైరెక్టర్ షేక్ ఇసుబ్, ూూజ మెంబర్ సత్యనారాయణ గారు, కోట్నాక్ గణేష్, పవార్ రాజు జాదవ్ శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఆదివాసీ నాయకులు గ్రామ పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క కృషితో ఇందిరా డైరీతో మహిళల ఆర్థిక అభివృద్ధికి బాటలు



- పాడి గేదెలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలి: ఏ ఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని, నవంబర్ 6 :
డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క కృషితో మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. చింతకాని రైతు వేదికలో ఏపీఎం నాగ పుల్లారావు అధ్యక్షతన శుక్రవారం ఇందిరా డైరీ పథకంపై అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా హాజరైన అంబటి వెంకటేశ్వరరావు డైరీ లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడంతో పాటు మహిళలకు నిరంతర ఆదాయం కల్పించాలనే లక్ష్యంతో డ్వాక్రా మహిళలకు సబ్సిడీపై పాడి గేదెలను అందించడం అభినందనీయమన్నారు.
పాడి గేదెల ద్వారా ప్రతిరోజూ పాలు ఉత్పత్తి చేసి విక్రయించడం ద్వారా మహిళలకు నిరంతర ఆదాయ మార్గం ఏర్పడుతుందని చెప్పారు. వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకుంటే కుటుంబ ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయన్నారు. మహిళలు కేవలం లబ్ధిదారులుగా కాకుండా స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదిగి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అంబటి ఆకాంక్షించారు.
ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పాడి గేదెలను బాధ్యతగా సంరక్షించాలని, వాటిని పాడి ఉత్పత్తి పెంపునకు కృషి చేస్తూ ఆర్థిక అభివృద్ధి సాధించాలని సూచించారు. గేదెలకు సకాలంలో పశువైద్య సేవలు, పౌష్టికాహారం, తగిన సంరక్షణ అందించాలని తెలిపారు. పాల ఉత్పత్తి, ఆదాయ వివరాలను సక్రమంగా నిర్వహించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.
మహిళల ఆర్థిక స్వావలంబనతోనే కుటుంబాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అంబటి వెంకటేశ్వరరావు అన్నారు. ఇందిరా డైరీ పథకం విజయవంతం కావడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు సమన్వయంతో కృషి చేయాలని కోరారు. పాడి పరిశ్రమ అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రైతులకు వ్యవసాయంతో అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. ఈ
కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్, వెటర్నరీ ఏడీ పండరి బాబు, మండల వెటర్నరీ వైద్యులు రాంజీ, చింతకాని శ్రీనివాసరావు, నాగులవంచ గ్రామీణ అభివృద్ధి శాఖ డైరీ పర్యవేక్షకులు లక్ష్మణరావు, చింతకాని సర్పంచ్ కిలారి మనోహర్ బాబు, జిల్లా ఆత్మ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు, మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బండెల నాగార్జున, ఎస్కే కాసిం, వెలుగు సీసీలు, గ్రామ దీపికలు, ఇందిరా డైరీ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ,

- 85 ఇల్లు పట్టాలు అందజేసిన ఎమ్మెల్యే,
- అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా కృషి చేస్తా,
- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



సీ కే న్యూస్ చేగుంట :చేగుంట మండల కేంద్రంలో రైతు వేదికలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ స్రవంతి,తాసిల్దార్ బాల లక్ష్మి ,మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళ్ రావు ఆధ్వర్యంలో కళ్యాణి చెక్కుల పంపిణీ మరియు డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎన్ని రోజులుగా ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న మ సొంతింటి కల నెరవేరిందని లబ్ధిదారుల్లో సంతోషం వ్యక్తపరిచారు, అయితే ఇళ్ల కేటాయింపులో తమకు అవకాశం దక్కలేదని కొందరు అర్హులు నిరాశ వ్యక్తం చేసారు,దీంతో పంపిణీ కార్యక్రమం కొందరి కుటుంబాల్లో సంతోషాన్ని నింపగా, మరికొందరిలో అసంతృప్తికి కారణమైంది.
అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడాలని, ఇళ్ల కేటాయింపులో పారదర్శకత పాటించి మిగిలిన అర్హులకు కూడా న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.
ఇల్లు లభించిన వారి కల సాకారమైన వేళ.. ఇల్లు రాని వారి ఆశలు ఎప్పుడు నెరవేరుతాయో వేచి చూడాల్సిందే.
అక్బరు 15 ఏళ్ల కల సాకారం,
చేగుంట కు పట్టణ నికి చెందిన వికలాంగుడు అక్బర్ మాట్లాడుతూ డబుల్ బెడ్రూమ్ ఇల్లు దక్కడంతో గత 15 సంవత్సరాల నిరీక్షణకు తెరపడింది. సొంతింటి కల నెరవేరడంతో అక్బర్ కుటుంబ ఆనందం వ్యక్తం చేశారు. ఇల్లు మంజూరు పట్టాలు పొందిన ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు,
ఈ కార్యక్రమం లో సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, తూప్రాన్ ఆర్డిఓ భాగయ్యా, జిల్లా హౌసింగ్ పీడీ, ఎంపీడీఓ చిన్న రెడ్డి, మార్కెట్ కమిటీ తాడేం వెంగళ్ రావు, హౌసింగ్ ఏఈ రియాజ్, వివిధ గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్, పార్టీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వార్డ్ సభ్యులు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

మైనర్ల డ్రైవింగ్‌పై పోలీసుల కొరడా.. 15 వాహనాలు సీజ్!



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల గద్వాల : మైనర్లు వాహనాలు నడుపుతున్నారన్న సమాచారంతో గద్వాల పాత బస్టాండ్ సర్కిల్‌లో సీఐ టంగుటూరి శ్రీనివాస్, టౌన్ ఎస్ఐ ఎం. శ్రీనివాస్ సిబ్బందితో కలిసి మెరుపు తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ మైనర్లు నడుపుతున్న సుమారు 15 వాహనాలను సీజ్ చేశారు. పట్టుబడిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు, యజమానులపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి:గ్రామ సర్పంచ్ రామచంద్ర రావు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండల పరిధిలో చిన్న మండవ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం 10 గంటలకు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిన్న మండవ గ్రామ సర్పంచ్ పర్స రామచంద్రరావు ఏ ఏ పీ సి డోకుపర్తి త్రివేణి హాజరయ్యారు.
ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్య ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని, విద్యార్థులు ఆటపాటలతో పాటు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఉన్నత చదువులు చదివి జీవితంలో మంచి స్థాయికి చేరుకోవడంతో పాటు తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పిల్లలు సెల్‌ఫోన్లకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, చెడు అలవాట్లు, మత్తు పదార్థాలు, సినిమాల ప్రభావానికి దూరంగా ఉంచి మంచి నడవడికతో పెంచాలని కోరారు.
అనంతరం హెచ్ఎం రాంబాబు
మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన అలవాట్లపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పిల్లల చదువులో తల్లిదండ్రులు కూడా భాగస్వాములై ఇంటి వద్ద చదువుపై శ్రద్ధ చూపేలా ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థుల మార్కుల వివరాలను తల్లిదండ్రులకు చూపించి వారి సంతకాలు తీసుకుంటూ, చదువుతో పాటు ఆటలు, ఇతర కార్యక్రమాల్లోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని వివరించారు. పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించుకుంటూ విద్యార్థులకు మరింత మెరుగైన విద్య అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పర్స గాని రాంబాబు నాగేలి వీరలక్ష్మి అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మల్లాపూర్ తాండలో ప్లాస్టిక్ కంపెనీని వెంటనే రద్దు చేయాలి



షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలము సీక్ న్యూస్ ప్రతినిధి నవంబర్ 06

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం మల్లాపూర్ తాండ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 18లో రాంరెడ్డి అనే వ్యక్తి మీనాక్షి ఎంటర్‌ప్రైజెస్ పేరుతో ప్లాస్టిక్ కంపెనీని స్థాపించారు.కేవలం ప్లాస్టిక్ కటింగ్ మాత్రమే చేస్తామని చెప్పి కంపెనీ ప్రారంభించినప్పటికీ, ప్రస్తుతం వివిధ ప్రాంతాల నుంచి దుర్వాసన వెదజల్లే చెత్తాచెదారం, ఇతర వ్యర్థాలను తీసుకొచ్చి నిల్వ చేస్తుండటంతో మల్లాపూర్ తాండతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ కంపెనీ కారణంగా గ్రామంలో తీవ్రమైన దుర్వాసన వ్యాపిస్తూ ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతోంది. చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలు, జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా కంపెనీ నుంచి వెలువడుతున్న మురుగునీరు కాలువల ద్వారా రామాయ చెరువులో కలుస్తుండటంతో చెరువు నీరు, భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కావున మండల స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి ఈ కంపెనీపై సమగ్ర విచారణ జరిపి, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే కార్యకలాపాలను నిలిపివేసి, కంపెనీని రద్దు చేసి మరో ప్రాంతానికి తరలించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయంపై ఈరోజు గ్రామ పెద్దలందరూ కలిసి గ్రామ పంచాయతీ కార్యదర్శి గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది.మాకు కావాల్సింది డంపింగ్ యార్డులు కాదు... ఆరోగ్యకరమైన వాతావరణం. ప్రజల ఆరోగ్యమే మా మొదటి ప్రాధాన్యత.,మల్లాపూర్ తాండ గ్రామ ప్రజల తరఫున.

పొంగిలేటి పర్యటన విజయానికి కాంగ్రెస్ నేతలు సలహాలు

- మంత్రి పొంగులేటి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి
- సభా ప్రాంగణం, వేదిక, మౌలిక సదుపాయాలపై అధికారులకు సూచనలు
- ఫ్లెక్సీలతో హోరెత్తిస్తున్న మాజీ ఎంపీపీ శివశంకర్ గౌ డ్



షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామ మండలం సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 06 :రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలో శనివారం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో సభా ఏర్పాట్లను షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణం, వేదిక, మౌలిక సదుపాయాలు, ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మంత్రి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. పర్యటన సందర్భంగా మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ప్రియాంక దంపతుల ఆకర్షనీయమైన ఫ్లెక్సీలు హైలెట్గా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంచనపల్లి శివశంకర్ గౌడ్, గిరిజన ఆదివాసీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ రఘు నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కొత్తూరు మున్సిపల్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, నందిగామ సింగిల్ విండో చైర్మన్ చంద్రపాల్ రెడ్డి, మేకగూడ సింగిల్ విండో వైస్ చైర్మన్ విఘ్నేష్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహ, ఎస్సీ సెల్ నియోజకవర్గ కన్వీనర్ జంగారి రవి, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



- కొండారెడ్డి సుమన్ కుమారుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ఎమ్మెల్యే శంకర్
- వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు..
- హాజరైన షాద్ నగర్ జర్నలిస్టులు కెపి, భవాని వేణుగోపాల్, రాఘవేందర్ గౌడ్ తదితరులు

షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 06 : రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొండారెడ్డి సుమన్ కుమారుడి జన్మదిన,వేడుకలు,ర్ఖూన్సీమియా గూడలోని ఓ మినీ ఫంక్షన్ హాల్‌లోఘనంగా,నిర్వహించారు. ఈ వేడుకలకు షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ హాజరై చిన్నారిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు మంచనపల్లి శివశంకర్ గౌడ్, పిన్నింటి మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ గౌడ్ తదితరులు హాజరై చిన్నారికి ఆశీస్సులు అందజేశారు.ఈ వేడుకల్లో జర్నలిస్టుల సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీనియర్ జర్నలిస్టు కేపీతో పాటు భవాని వేణుగోపాల్, రాఘవేంద్ర గౌడ్, హరి జీవన్, మధుసూదన్ గౌడ్, శ్రీనివాస్, సాయినాథ్ రెడ్డి తదితర జర్నలిస్టులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపారు.,అలాగే మాజీ సర్పంచ్ రాజు, కాంగ్రెస్ నాయకులు ఇందూరి శ్రీనివాస్, కర్రోల సురేందర్, రాములు గౌడ్, యువ నాయకుడు నవీన్ చారి, గోవిందు నాయక్, బోకుల రాజు తదితరులు పాల్గొని వేడుకల్లో సందడి చేశారు. పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు, జర్నలిస్టులు ఒకే వేదికపై కలవడంతో జన్మదిన వేడుకలు సందడిగా సాగాయి

ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భజలాల పెంపు



సీకే న్యూస్ ప్రతినిధి ఇల్లందు నవంబర్ 6. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం సుదిమళ్ల గ్రామ సర్పంచ్ కుంజా సుకనయ్య పిలుపునిచ్చారు.ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి పెరిగే అవకాశం ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి హనుమంతుల పహాడ్.
భవిష్యత్తులో నీటి ఎద్దడి సమస్యను అధిగమించడంతో పాటు భూగర్భజలాలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద విధిగా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని ఇల్లందు మండలం సుదిమళ్ల గ్రామపంచాయతీ సర్పంచ్ కుంజా సుకనయ్య ప్రజలకు సూచించారు.ఎల్‌నినో ప్రభావం కారణంగా రానున్న రోజుల్లో నీటి కొరత పెరిగే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఇప్పటి నుంచే నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.వర్షపు నీటిని వృథా చేయకుండా ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకి భూగర్భజలాలు పెరగడమే కాకుండా, ఇళ్ల పరిసరాలు, బహిరంగ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రత మెరుగుపడుతుందని వివరించారు.భవిష్యత్తు తరాలకు నీటి కొరత లేకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సర్పంచ్ కుంజా సుకనయ్య పిలుపునిచ్చారు.

ఆత్మస్థైర్యంతో కోలుకుంటున్న గోపిక మంత్రి సవిత.



- త్వరలో స్కూల్ కూడా వెళతానంటున్న విద్యార్థిని.
- మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపిన బాధితురాలు.
- బాధిత కుటుంబానికి, విద్యార్థినికి అండగా కూటమి ప్రభుత్వం.
- మహిళలు, బాలికల భద్రతకు సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యం.
- హంతకులకు అండగా జగన్.
- రాప్తాడు నిందితుడికి న్యాయ సహకారం మంత్రి సవిత మండిపాటు.
- బెంగుళూరు మణిపాల్ లో విద్యార్థినికి మంత్రి సవిత పరామర్శ.

బెంగళూరు, సీక్ న్యూస్ ప్రతినిధి విద్యార్థిని గోపిక కోలుకుంటోందని, మంత్రి నారా లోకేష్ మంచి వైద్యమందిస్తున్నారని, తాను త్వరలో స్కూల్ కూడా వెళ్లతానని, పదో తరగతి పరీక్షలు కూడా రాస్తానని ఆమె ఎంతో ఆత్మ స్థైర్యంతో చెబుతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మంత్రి నారా లోకేష్ సొంత బిడ్డ మాదిరిగా గోపిక ఆరోగ్యం పై శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. నిందితుడు హేమంత్ ను కాపాడడానికి జగన్ ప్రయత్నిస్తున్నాడని, కూటమి ప్రభుత్వం పై బురదజల్లాలనే ఉద్దేశంతో, ఆయనెప్పుడూ హంతకులను వెంటేసుకుంటా వస్తున్నారని మండి పడ్డారు. రాష్ట్రంలో మహిళలు, బాలికల భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, వేధించినా అదే వారికి చివరి రోజని హెచ్చరించారు. బెంగళూరు లోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత బాలిక గోపికను మంత్రి సవిత శుక్రవారం పరామర్శించారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. గురువారం బాలికకు నిర్వహించిన శస్త్రచికిత్స విజయవంత మైందని, ప్రస్తుతం గోపిక ఆరోగ్యం క్రమంగా మెరుగు పడుతోందని వైద్యులు తెలిపినట్లు మంత్రి వెల్లడించారు. దాడికి గురైన విషయం తెలిసిన వెంటనే విద్యార్థినిని అనంతపురం నుంచి బెంగళూరు లోని మణిపాల్ ఆసుపత్రికి గ్రీన్ ఛానల్ ద్వారా వేగంగా తరలించి సకాలంలో వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. తనకు మెరుగైన వైద్యమందిస్తున్నారని, మంత్రి నారా లోకేష్ కు విద్యార్థిని ధన్యవాదాలు తెలిపినట్లు మంత్రి సవిత సవిత వెల్లడించారు. తాను త్వరలో స్కూల్ కు వెళతానని, పదో తరగతి పరీక్షలు కూడా రాస్తానని విద్యార్థి గోపిక ఎంతో ఆత్మస్థైర్యంతో మాట్లాడుతోందని తెలిపారు. సబాధితురాలి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు ప్రభుత్వ అధికారులు , ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున డాక్టర్ గంగాధర్ రెడ్డి బాలిక వైద్య సేవలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు తమకు అండగా నిలిచి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ బాలిక కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారని మంత్రి సవిత వెల్లడించారు.

హంతకులకు జగన్ న్యాయ సహకారం: జగన్ రెడ్డి స్వార్థ రాజకీయాలు చేస్తూ, హంతకులను వెంటేస్తుకొస్తున్నారని మంత్రి సవిత మండి పడ్డారు. డ్రైవర్ ను హత్య చేసిన ఎమ్మెల్సీ అనంతబాబును, మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు తనయుడిని, రాప్తాడులో విద్యార్థిని పై రంపంతో దాడి చేసిన నిందితుడిని జగన్ అండగా నిలుస్తూ వస్తున్నారన్నారు. తన లీగల్ టీమ్ తో రాప్తాడు నిందితుడిని కాపాడడానికి హైకోర్టులో పిల్ వేశారన్నారు. ప్రజల మాన, ప్రాణాలకంటే జగన్ కు హంతకులే ముఖ్యమన్నారు. రాప్తాడు నిందితుడిని చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామన్నారు. అరెస్టు చేయడానికి వెళ్లిన సమయంలో దాడి చేయడం వల్లే నిందితుడి పై పోలీసులు కాల్పులు జరపారన్నారు. రాష్ట్రంలో మహిళలు, బాలికల భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, వేధింపులకు పాల్పడినా అదే వారికి చివరి రోజని మంత్రి సవిత హెచ్చరించారు. మహిళలు, బాలికల పై ఎక్కడైనా దాడులు జరిగితే ప్రభుత్వం ఉపేక్షించబోదని మంత్రి సవిత స్పష్టం చేశారు. రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని, యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి ముఠాల పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత తెలిపారు. విద్యార్థిని కుటుంబానికి భరోసా: అంతకు ముందు ఆసుపత్రికి వెళ్లిన మంత్రి సవిత...విద్యార్థిని కుటుంబ సభ్యులు, వైద్యులతో మాట్లాడారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యమందించాలని సూచించారు. గోపిక త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాలిక కుటుంబానికి ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని మంత్రి సవిత భరోసా ఇచ్చారు.